జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 02 సంచిక : 34, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 02- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



## జూన్ 5న రాష్ట్ర కేబినెట్ భేటీకి నిర్ణయం

- కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష
- సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష - పలు కీలక అంశాలపై చర్చ
- రాజీవ్ యువ వికాసంపై కేబినెట్‌లో ఫైనల్ డెసిషన్
- ఉద్యోగుల సమస్యలపైనా మంత్రివర్గంలోనే చర్చ
- ధాన్యం కొనుగోళ్లపై మంత్రి ఉత్తమ్‌కు సీఎం ప్రశంస

హైదరాబాద్: రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆయన వివిధ శాఖల పనితీరును, మిగతా..2లో




మరోసారి కరోనా కలకలం...

## డబ్ల్యూహెచ్ఓ స్పందన

- ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను పర్యవేక్షణలో ఉంచిన డబ్ల్యూహెచ్ఓ
- కొత్త వేరియంట్ల తీవ్రత తక్కువేనని, ఆందోళన వద్దని ఐసీఎంఆర్ వెల్లడి
- అప్రమత్తత, సర్వసన్నద్ధత అవసరమని నిపుణుల సూచన
- భారత్ లోనూ మళ్ళీ కరోనా వైరస్ వ్యాప్తి పెరుగుదల
- జూన్ 1 ఉదయం నాటికి దేశవ్యాప్తంగా 3,758 క్రియాశీల కేసులు

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వ్యాప్తి మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఇటీవల స్పందించింది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను 'పర్యవేక్షణలో ఉన్న వేరియంట్లు'గా వర్గీకరించినట్లు డబ్ల్యూహెచ్ఓ మే 23న ఒక ప్రకటనలో పేర్కొంది. పలు దేశాల్లో వేగంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ.1.8.1 మిగతా..2లో



## ప్రపంచ సుందరి 'సుచాత'

### థాయ్‌లాండ్ సుందరికి కిరీటం

- మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ
- రెండు, మూడో రన్నరప్‌లుగా పోలండ్, మార్టినిక్ సుందరీమణులు
- సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విజేతల ప్రకటన
- టాప్-20కే పరిమితమైన మిస్ ఇండియా నందిని గుప్తా




హైదరాబాద్: థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు ప్రపంచ సుందరి కిరీటాన్ని అలంకరిస్తున్న మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా. చిత్రంలో మొదటి రన్నరప్ ఇథియోపియా యువతి హాసెట్ డెరెజే, రెండో రన్నరప్ మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్ మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్ మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత సొంతం చేసుకున్నారు. మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ హాసెట్ డెరెజే, రెండో రన్నరప్‌గా మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్‌గా మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్ నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో విజేతలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం ఉత్కంఠభరితంగా ఫైనల్స్ జరిగాయి. ప్రపంచ సుందరిగా గెలిచిన థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు మిస్ వరల్డ్ 2024 మిగతా..2లో

## బాబూ.. సేవలను సమాధి చేయడమే మీ విజనా?

- రేషన్ డోర్ డెలివరీ రద్దుతో పేదలకు మళ్లీ కష్టాలు తప్పవన్న జగన్
- 9,260 రేషన్ వాహనాల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం
- దాదాపు 20 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఉపాధికి గండి
- రేషన్ సిబ్బందిని స్మగ్లర్లు అనడం దారుణమన్న మాజీ సీఎం
- వాలంటీర్లతో పాటు 3 లక్షల మంది ఉద్యోగాలు తీశారని ఆరోపణ





అమరావతి: వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇంటికే అందుతున్న సేవలపై చంద్రబాబు కక్ష సాధిస్తున్నారని, ముఖ్యంగా రేషన్ డోర్ డెలివరీ విధానాన్ని రద్దు చేసి పేదలకు మళ్లీ కష్టాలు తెస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అంటే మంచి మనసుతో ప్రజల అవస్థలు తీర్చాలి కానీ, వారిని కష్టపెట్టడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. గతంలో రేషన్ కోసం ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలతో పాటు ఇంటివద్దకే నాణ్యమైన మిగతా..2లో



## ప్రతి ఒక్కరూ విజేతలే సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచం ముందుంచేందుకు మిస్ వరల్డ్ పోటీలు దోహదపడ్డాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతిని, చరిత్రను, విలువలను గర్వంగా ప్రదర్శించామని పేర్కొన్నారు. 72వ మిస్ వరల్డ్ కిరీటాన్ని కైవసం చేసుకున్న ఓపల్ సుచాతను అభినందించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిలోనూ విజేతలు ఉన్నారని అన్నారు. "మిస్ వరల్డ్ పోటీదారులు వారి నిబద్ధత, మేధస్సు, విలువలు, అందం, ఉద్దేశాలను ఆవిష్కరించారు. ఈ పోటీల ద్వారా 'తెలంగాణ రైజింగ్'ను ప్రపంచానికి పరిచయం చేశాం. ప్రపంచమంతా ఒకే మాట చెబుతుంది తెలంగాణ జరూర్ ఆనా(తెలంగాణకి తప్పకుండా రావాలి)" అని సీఎం పేర్కొన్నారు.

## ఎంతో తెలివిగా... రష్యాపై డ్రోన్ దాడులు చేసిన ఉక్రెయిన్!

రష్యాలోని వ్యూహాత్మక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడులు



ఏడాదిన్నర పాటు ప్రణాళిక... 'ఆపరేషన్ స్పైడర్ వెబ్' పేరుతో రహస్య కార్యాచరణ

చెక్క క్యాబిన్లలో డ్రోన్లు దాచి, ట్రక్కుల ద్వారా రష్యాలోకి తరలించి ప్రయోగం

2లో

## ముస్లిం ఓట్ల కోసమే బుజ్జగింపు రాజకీయాలు

బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలను ప్రోత్సహిస్తున్నారు

బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధ్వజం



కేవలం ముస్లింల ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్‌ను, వక్ఫ్ సవరణ బిల్లును గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారు

## రాష్ట్రంలో ఓ కుటుంబ డ్రామా నడుస్తోంది

- దండుకున్న సొమ్ము పంపకాల్లో గొడవలే ఇందుకు కారణం
- ఆ డ్రామాలో మనం పాత్రధారులం కావాల్సిన అవసరం లేదు




2లో

- బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి
- రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



2లో

## 4 నెలల్లో 11% తగ్గిన సైబర్ నేరాల ఫిర్యాదులు

- గతేడాదితో పోలిస్తే తగ్గుదల నమోదు
- 16 శాతానికి చేరిన రికవరీ: తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో
- దేశవ్యాప్తంగా సైబర్ నేరాల నమోదు 28 శాతం పెరిగినట్లు వెల్లడి
- గతేడాది ఇదే కాలంలో 6,763 కేసులు నమోదవగా ఈ ఏడాది 7,575 కేసులు నమోదు

## నాటికీ.. నేటికీ.. ఎప్పటికీ అదో సైకో పార్టీ..

- అబ్బే.. వాళ్లేమీ మారలేదు.. మారరు కూడా!:
- 'వైకాపా' పైశాచికత్వంపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో.. ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పని చేస్తూనే ఉంటారు
- పజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదు



అమరావతి: ఇబ్రహీం పట్నంలో వైకాపా కార్యకర్తల పైశాచికత్వంపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదన్నారు. మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చి.. వాళ్లు చేసిన పిచ్చి చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మిగతా..2లో

## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది

- సిద్ధిపేట జిల్లా తీగుల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన హరీశ్‌రావు
- అందాల పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు చేశారంటూ ప్రభుత్వంపై విమర్శ
- తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన హరీశ్
- కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఆపేస్తారా అని ప్రశ్న
- సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ఒట్టేసి మాట తప్పారని ఆరోపణ



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యక్రమాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో మిగతా..2లో



2లో

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలి

- ముస్లిం పర్సనల్‌లా బోర్డు సభలో వక్తల డిమాండ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ
- భారీ సంఖ్యలో హాజరైన ముస్లింలు
- వక్ఫ్ బోర్డు సవరణ చట్టం 2025ని వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు ఆధ్వర్యంలో ధర్నా, భారీ సభ

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సోమవారం - 02 - జూన్ - 2025

# జూన్ 5న రాష్ట్ర కేబినెట్ భేటీకి నిర్ణయం

మొదటి పేజి తరువాయి



ఆయన వివిధ శాఖల పనితీరును, ప్రభుత్వ పథకాల అమలును సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలోనే, జూన్ 5వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కేబినెట్ భేటీలో పలు ముఖ్యమైన అంశాలు చర్చకు రానున్నాయి. నేటి సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతి, రెవెన్యూ సదస్సుల నిర్వహణ, రానున్న పంటల సీజన్‌కు సంబంధించి వ్యవసాయ సాగు సన్నద్ధత వంటి అంశాలపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక విషయంలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అర్హులను ప్రకటించాలని స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడికి కూడా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరకూడదని ఆయన గట్టిగా చెప్పారు. ఈ పథకంపై తుది నిర్ణయాన్ని కేబినెట్‌లో చర్చించిన అనంతరం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ఉద్యోగుల సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని కమిటీ ఇప్పటికే ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది. ఆ నివేదికలోని ముఖ్యాంశాలను భట్టి విక్రమార్క ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు వివరించారు. ఈ నివేదికలోని అంశాలను కూడా జూన్ 5న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి, తగిన నిర్ణయాలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించినందుకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు.

# మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది

మొదటి పేజి తరువాయి

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన హరీశ్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శల వర్షం కురిపించారు.

అందాల పోటీలతో రాష్ట్రానికి చెడ్డపేరు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన అందాల పోటీలపై హరీశ్‌రావు మండిపడ్డారు. "అందాల పోటీల కోసం ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న మిస్ ఇంగ్లండ్, ఒకరు తనతో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించడం చూశాం. కేవలం విందులు, వినోదాల కోసమే ఈ పోటీలు నిర్వహించారు తప్ప, దీనివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు రావడం మినహా మరే ప్రయోజనం లేదు" అని ఆయన అన్నారు. మూసీ ప్రక్షాళన, 'హైడ్రా' వంటి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికొదిలేసిందని దుయ్యబట్టారు.

తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై ఆగ్రహం

ఉద్యమ సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడంపై హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెస్తానన్న మార్పు? తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన తల్లి విగ్రహాన్ని మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని ప్రశ్నించారు. రాజీవ్ యువశక్తి పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తారా?

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. "కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఆయన ప్రవేశపెట్టిన రైతు బంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను రద్దు చేస్తారా? ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు, వాటిని తీసేస్తారా? అద్భుతమైన సచివాలయాన్ని నిర్మించారు, దాన్ని కూల్చేస్తారా? హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే, దాన్ని కూడా తొలగిస్తారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని హరీశ్‌రావు విమర్శించారు. "దేవుడి మీద ఒట్టేసి మరీ మాట తప్పిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# నాటికీ.. నేటికీ.. ఎప్పటికీ అదో సైకో పార్టీ..

వాళ్లు చేసిన పిచ్చి చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట శుభకార్యానికి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. ఆ మార్గంలో వెళ్తున్న ఓ బాలుడి సైకిల్ లాక్కుని దారుణంగా ప్రవర్తించారు. సైకిల్‌ను గాల్లో తిప్పి.. నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు. ఓ పక్క ఆ పిల్లాడు ఏడుస్తున్నా పట్టించుకోకుండా దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన షేర్ చేశారు. "అబ్బే.. వాళ్లేమీ మారలేదు..మారరు కూడా. ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో.. ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పని చేస్తూనే ఉంటారు. అందుకే నాటికీ.. నేటికీ.. ఎప్పటికీ అదో సైకో పార్టీ.. వాళ్లకి సైకో నాయకుడు! ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.

# మరోసారి కరోనా కలకలం... డబ్ల్యూహెచ్ఓ స్పందన

మొదటి పేజి తరువాయి

పలు దేశాల్లో వేగంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కారణంగా ఇన్ఫెక్షన్లు, ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య ఏకకాలంలో పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందనడానికి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ కొత్త వేరియంట్ లక్షణాలను, ప్రభావాన్ని తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.

ఐసీఎంఆర్ అంచనాలు.. అప్రమత్తత అవసరం

మరోవైపు, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) వెల్లడించిన సమాచారం ప్రకారం, దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జరిపిన జీనోమ్ సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఒమిక్రాన్ జాతికి చెందిన ఉప రకాలుగా నిర్ధారణ అయ్యాయి. 2022లో ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వేగంగా వ్యాప్తి చెందడానికి ఒమిక్రాన్ వేరియంటే కారణమన్న సంగతి తెలిసిందే. మన దేశంలో ఎల్ఎఫ్.1, ఎక్స్ఎఫ్‌జీ, జేఎన్.1, ఎన్‌బీ.1.8.1 వంటి వేరియంట్లను గుర్తించగా, వీటిలో మొదటి మూడు వేరియంట్లే ఎక్కువగా వ్యాప్తిలో ఉన్నాయని ఐసీఎంఆర్ చీఫ్ రాజీవ్ బహల్ ఇటీవల వెల్లడించారు. దేశంలో కరోనా వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. రోజురోజుకూ కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 1వ తేదీ ఉదయం 8 గంటల సమయానికి దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి చేరింది. ఈ పరిణామం ప్రజల్లో మళ్లీ కొవిడ్ భయాలను రేకెత్తిస్తోంది.

వివిధ రాష్ట్రాల్లో కేసుల వివరాలు

తాజా గణాంకాల ప్రకారం, అత్యధికంగా కేరళలో 1400 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (485), ఢిల్లీ (436), గుజరాత్ (320), పశ్చిమ బెంగాల్ (287), కర్ణాటక (238) రాష్ట్రాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, ఆంధ్రప్రదేశ్‌లో 23 క్రియాశీల కేసులు ఉండగా, తెలంగాణలో 3 కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి మొత్తం 3,758 మంది కొవిడ్‌తో చికిత్స పొందుతున్నారు. ఈ ఏడాది కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 28కి చేరినట్లు అధికారిక సమాచారం.

# నేటి నుంచి సంక్షేమ పథకాల జోష్

నల్లగొండ, :రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం కొత్త సంక్షేమ పథకాలను అమలు చేయనుంది. ప్రధానంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రభు త్వం ప్రారంభించనుంది. యువత సాధికారత, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడమే లక్ష్యంతో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రూపొందించింది. పథకంలో భాగంగా రూ. లక్షలోపు సబ్సిడీని తొలివిడత అందజేయనున్నారు.ప్రతి నెలా విడతల వారీగా ఈ పథకాన్ని అమలు చేస్తారు. అక్టోబ రు 2 నాటికి లబ్ధిదారులందరికీ అందజేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జూన్ మొదటి వారంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కిం ద చేపట్టిన ఇళ్లను ప్రారంభిస్తారు. పనులు జరుగుతున్న తీరును బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా నిధులు మంజూరు చేస్తారు. జూన్ మొదటి వారంలో కొందరూ గృహప్రవేశం చేసేందుకు ఏర్పాట్లు కూ డా జరిగాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కొత్త పథకాలను వేగవంతం చేయాలని నిర్ణయించి ఆయా పథకాలను అమలులోకి తీసుక వస్తున్నారు. రాజీవ్ యువ వికాసతోపాటు గ్రామపాలన అ?ధికారులకు నియామక ఉత్తర్వులు, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు, రైతుభరోసా పెండింగ్ నిధులపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించారు. అదేవిధంగా ఉద్యోగులకు డీఏ ప్రకటన చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

3నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించనుంది. ఈనెల 3వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. రెవెన్యూ సదస్సుల వివరాలను ముందుగానే ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే సదస్సులకు ఒక రోజు ముందే టాంటాం ద్వారా ప్రచారం చేయనున్నారు. రెవెన్యూ సదస్సులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తారు. ప్రతీ రోజు సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆ రోజు వచ్చిన దరఖాస్తులపై చర్చిస్తారు. దరఖాస్తుల డేటా కోసం ప్రత్యేకంగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రతీ మండలంలో రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందానికి తహసీల్దార్, మరో బృందానికి నాయబ్ తహసీల్దార్ నాయకత్వం వహిస్తారు. బృందంలో ఆర్ఐ, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉండనున్నారు. దరఖాస్తు స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రసీదు ఇవ్వడంతో పాటు దరఖాస్తులను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తారు.

రెవెన్యూ గ్రామాల్లో ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు సోమవారం జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఫౌండేషన్ సీడ్ పంపిణీ చేయనున్నారు. అందుకు సంబం?ధించి వ్యవసాయ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. రెవెన్యూ గ్రామాల్లో ముగ్గురు రైతుల చొప్పున ఎంపిక చేశారు. వరికి సంబంధించి రెండు కిట్లు, పెసర్లు ఒక కిట్ పంపిణీ చేస్తారు. నల్లగొండ జిల్లాలో 33 మండలాల్లో 140 క్లస్టర్లను ఎంపిక చేయగా, అందులో 564 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 564 గ్రామాలకు మొత్తం 1,692 కిట్లను పంపిణీ చేస్తారు. వీటిలో వరి విత్తనాల కిట్స్ 1128 ఉండగా, పెసర్లు 564 కిట్లు ఉన్నాయి. రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేసి విత్తన ఉత్పత్తిని సాధించడం కోసం ఫౌండేషన్ సీడ్‌ను పంపిణీ చేస్తున్నారు. మూడు జిల్లాలకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా విడుదలైంది. యాదాద్రి జిల్లాలో పంట నష్టపోయిన 1,385 ఎకరాలకు 1,029 మంది రైతులకు రూ.1,38,56,000 పరిహారం చెల్లించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 1,104 ఎకరాలకు సంబంధించి 662మంది రైతులకు రూ.1,10,41,750 వారి ఖాతాలో జమ చేయనున్నారు. నల్లగొండ జిల్లాలో 726 ఎకరాలకు సంబంధించి 679మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.72.69లక్షలు మంజూరు కాగా, వీటిని ప్రభుత్వం విడుదల చేసింది.

# ప్రపంచ సుందరి 'సుచాత'







మొదటి పేజి తరువాయి

ప్రపంచ సుందరిగా గెలిచిన థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా కిరీటాన్ని అలంకరించారు. సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ అందనుంది. 21 ఏళ్ల సుచాత ఇంటర్నేషనల్ రిలేషన్స్ స్టూడెంట్, మోడల్. 2024 మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ పోటీల్లో మూడో రన్నరప్‌గా నిలిచిన ఆమెకు త్రుటిలో కిరీటం చేజారింది. ఈసారి మిస్ వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్నారు. థాయ్‌లాండ్ నుంచి మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న తొలి భామగా నిలిచారు. భారత్ తరఫున పోటీల్లో పాల్గొన్న నందిని గుప్తాకు నిరాశే ఎదురైంది. టాప్-20కి ఆమె పరిమితమైంది. హైదరాబాద్ వేదికగా మూడు వారాలపాటు జరిగిన మిస్‌వరల్డ్ పోటీలు విజయవంతమయ్యాయి. రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరిగిన ఈ పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా 108 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొన్నారు. శనివారం నాటి ఫైనల్ పోటీలు అన్నిదేశాల సుందరీమణుల పరిచయం, ర్యాంప్‌వాక్‌తో ప్రారంభమయ్యాయి. డిజైనర్ అర్చనా కొచ్చర్ డిజైన్ చేసిన తెలంగాణ, భారతీయ సంప్రదాయ పట్టు వస్త్రాలతో ముద్దుగుమ్మలు మరింత మెరుస్తూ సభికులకు అభివాదం చేశారు. ఆ తర్వాత టాప్ 40లోకి అర్హత సాధించిన దేశాలను ఖండాల వారీగా వేదికపై ఆహ్వానించారు. అమెరికా-కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా-ఓషియానాలో ఒక్కో ఖండం నుంచి పది మందికి చోటు కల్పించారు. తర్వాత టాప్ 20, టాప్ 8ను ఎంపిక చేశారు. మిస్ వరల్డ్‌గా గెలిస్తే ఏం చేస్తారనే ఉమ్మడి ప్రశ్నను వీరిని అడిగారు. 45 సెకన్లలో అత్యుత్తమంగా సమాధానం చెప్పిన నలుగురిని ఆయా ఖండాల విజేతలుగా ఎంపిక చేశారు. వీరిలో ప్రపంచ సుందరిని తేల్చేందుకు న్యాయనిర్ణేతలు ప్రశ్నలు అడిగారు. ఇచ్చిన సమాధానాల ఆధారంగా మిస్ వరల్డ్ 2025గా థాయ్‌లాండ్ భామను ప్రకటించారు.

న్యాయ నిర్ణేతలు వీరే

పోటీలకు నటులు సోనూసూద్, రానా దగ్గుబాటి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్, మాజీ మిస్ ఇండియా నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ కెరినా టిర్రెల్, 72వ మిస్‌వరల్డ్ అఫిషియల్ స్టేజ్ డైరెక్టర్ డోనా వాల్ష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జ్యూరీ ఛైర్‌పర్సన్‌గా జూలియా మోర్లే ఉన్నారు. 2016 మిస్‌వరల్డ్ స్టెఫాని డెల్, ప్రజెంటర్ సచిన్ కుంభార్ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

ఎంపిక ఇలా...

మిస్ వరల్డ్ పోటీలో 108 దేశాల భామలు పోటీపడ్డారు

టాప్ 40.. వేర్వేరు పోటీల అనంతరం వీరిని ఎంపిక చేశారు. 16 మంది పోటీల ద్వారా విజేతలుగా నిలిచి ఫాస్ట్ ట్రాక్ విధానంలో రాగా.. మిగిలిన 24 మందిని జడ్జీల ఛాయిస్‌గా ఎంపిక చేశారు. మొత్తంగా ఒక్కో ఖండం తరఫున 10 మందిని ఎంపిక చేశారు. టాప్ 20...తదుపరి రౌండ్‌లో ఒక్కో ఖండం తరఫున ఐదుగురిని మాత్రమే ఎంపిక చేశారు. టాప్ 8. ..ఈ రౌండ్‌లో ఒక్కో ఖండం తరఫున ఇద్దరిని ఎంపిక చేశారు. మీరు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తారని ఉమ్మడి ప్రశ్న అడిగారు. టాప్ 4.. అత్యుత్తమ సమాధానం చెప్పిన నలుగురు ఆయా ఖండాల విజేతలుగా తుది రౌండ్‌లోకి అడుగుపెట్టారు. వీరిని జడ్జీలు ప్రశ్నలు అడిగారు.

విజేత.. అత్యుత్తమ సమాధానం చెప్పిన థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాత ప్రపంచ సుందరిగా నిలిచారు. ఫస్ట్ రన్నరప్‌గా మిస్ ఇథియోపియా, రెండో రన్నరప్ మిస్ పోలండ్, థర్డ్ రన్నరప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు.

# బాబూ.. సేవలను సమాధి చేయడమే మీ విజనా?

మొదటి పేజి తరువాయి



సచివాలయ వ్యవస్థలతో పాటు ఇంటివద్దకే నాణ్యమైన బియ్యాన్ని పారదర్శకంగా అందించిందని జగన్ తెలిపారు. ఎండనక, వాననక క్యూలైన్లలో నిలబడే దుస్థితిని, దోపిడీని అరికట్టామని అన్నారు. ఇప్పుడు ఆ విధానాన్ని రద్దు చేయడం ద్వారా పేదలను దోపిడీ చేయడానికి మళ్లీ ద్వారాలు తెరిచినట్టు కాదా? అని చంద్రబాబును ప్రశ్నించారు. "ప్రభుత్వ సేవల డోర్‌డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా?" అని నిలదీశారు. దేశం కొనియాడిన ఈ విధానాన్ని రద్దుచేసి ఏం సాధిస్తారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రవేశపెట్టిన 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడ్డ దాదాపు 20 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పొట్టకొట్టడం అన్యాయమని జగన్ పేర్కొన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వరదలు, విపత్తు సమయాల్లో కూడా సేవలందించిన ఈ వాహనాలను తొలగించడం సరైనదేనా అని నిలదీశారు. అంతేకాకుండా, ఈ సేవలందించిన వారిని స్మగ్లర్లుగా, మాఫియా ముఠా సభ్యులుగా చంద్రబాబు వ్యాఖ్యానించారని, ఆ వ్యాఖ్యలు ఏమాత్రం సబబుగా లేవని జగన్ విమర్శించారు. "ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా?" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ.10,000 ఇస్తామంటూ వాలంటీర్లను ఎన్నికల్లో వాడుకుని, అధికారంలోకి వచ్చాక వారిని రోడ్డుమీద నిలబెట్టారని జగన్ ఆరోపించారు. హేతుబద్ధీకరణ పేరుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న 33 వేల శాశ్వత ఉద్యోగాలకు శాశ్వతంగా సమాధి కట్టారని విమర్శించారు. విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, ఆర్బీకేలు, సచివాలయాలు అన్నింటినీ నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. రేషన్ వాహనాల తొలగింపుతో పేదలకు కష్టాలు మరింత పెరిగాయని, ఆ వాహనాలపై ఆధారపడ్డ 20 వేల మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని, వారికి కనీసం ప్రత్యామ్నాయం కూడా చూపలేదని అన్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాలంటీర్లు, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్‌లలో తొలగించిన వారితో కలిపి సుమారు 3 లక్షల మంది ఉద్యోగులు కోల్పోయారని జగన్ ఆరోపించారు. ఏడాది పాలనలోనే ఇన్ని లక్షల కుటుంబాల పొట్టకొట్టడం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# రాష్ట్రంలో ఓ కుటుంబ డ్రామా నడుస్తోంది

హైదరాబాద్: రాష్ట్రంలో ఇప్పుడు ఓ కుటుంబ డ్రామా నడుస్తోందని, అధికారంలో ఉన్నప్పుడు దండుకున్న సొమ్మును పంచుకోవడంలో తలెత్తిన గొడవలే ఇందుకు కారణమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. అవినీతి, అక్రమాలు చేసి దోచుకున్న ఆస్తుల కోసం జరుగుతున్న గొడవల్లో మనం పాత్రధారులం కావాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి, అక్రమాలపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో మచ్చలేని పాలన సాగిస్తోందన్నారు. మోదీ పాలనపై ఎలాంటి చర్చకైనా తాను సిద్ధమన్నారు. విద్యుత్, ఎరువులు, రైతుల సంక్షేమంపై చర్చకు సిద్ధమా? అని కాంగ్రెస్‌కు సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలన్నారు. రాహుల్ గాంధీకి దేశ చరిత్ర తెలియదని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కాగా, తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. బీజేపీ జిల్లా, మండల పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు.

వర్క్‌షాప్‌కు పలువురు డుమ్మా..

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్‌షాప్‌కు పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు గైర్హాజరయ్యారు. మొత్తం 11 మంది ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల్లో కేవలం నలుగురు మాత్రమే హాజరయ్యారు. పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, డీకే అరుణ, ఆర్.కృష్ణయ్య, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు హాజరయ్యారు. ఎంపీ కె.లక్ష్మణ్ నిజామాబాద్ పర్యటనలో ఉన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు అర్వింద్, గోడెం నగేశ్ గైర్హాజరయ్యారు.

# 4 నెలల్లో 11% తగ్గిన సైబర్ నేరాల ఫిర్యాదులు

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఆర్థిక సైబర్ నేరాల ఫిర్యాదులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 11 శాతం తగ్గినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో తెలిపింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 28 శాతం పెరిగినట్లు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొంది. దీనిప్రకారం జనవరి-ఏప్రిల్ మధ్య సైబర్ నేరగాళ్ల చేతిలో డబ్బులు కోల్పోయే ఘటనలు 19 శాతం తగ్గినట్లు వివరించింది. సైబర్ బాధితులు పోగొట్టుకున్న సొమ్ము రికవరీ 2024లో 13 శాతంగా నమోదవగా ఈ ఏడాది అది 16 శాతానికి పెరిగినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో తెలిపింది. గతేడాది ఇదే కాలంలో 6,763 కేసులు నమోదవగా ఈ ఏడాది 7,575 కేసులు నమోదైనట్లు పేర్కొంది. 2024లో 230 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశామని.. ఈ ఏడాదిలో 626 మంది నేరగాళ్లను పట్టుకున్నామని బ్యూరో వివరించింది. 1930 కాల్ సెంటర్‌కు ఫిర్యాదు అందిన వెంటనే 3 నిమిషాల్లోనే నగదు ఫ్రీజింగ్‌కు సంబంధించి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.

# ఎంతో తెలివిగా... రష్యాపై డ్రోన్ దాడులు చేసిన ఉక్రెయిన్!

ఢిల్లీ: రష్యాలోని వ్యూహాత్మక వైమానిక స్థావరాలపై ఉక్రెయిన్ అత్యంత పకడ్బందీగా, భారీ స్థాయిలో డ్రోన్లతో దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఏడాదిన్నర పాటు రహస్యంగా ప్రణాళిక రచించి, 'ఆపరేషన్ స్పైడర్ వెబ్' పేరుతో ఈ కార్యాచరణను అమలు చేసినట్లు సమాచారం. ఈ దాడుల్లో రష్యాకు చెందిన కీలకమైన బాంబర్ విమానాలు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ ప్రకటించగా, రష్యా మాత్రం దాడులను తిప్పికొట్టామని, స్వల్ప నష్టమే వాటిల్లిందని పేర్కొంది.

ఆపరేషన్ స్పైడర్ వెబ్ వివరాలు

ఉక్రెయిన్ రహస్య సంస్థ ఎస్‌బీయూ ఈ 'ఆపరేషన్ స్పైడర్ వెబ్'ను అత్యంత చాకచక్యంగా నిర్వహించినట్లు బీబీసీ కథనం వెల్లడించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఈ ఆపరేషన్‌ను వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ఎస్‌బీయూ వర్గాలు తెలిపినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు. ముందుగా ఎఫ్‌పీవీ డ్రోన్లను రష్యా భూభాగంలోకి రహస్యంగా తరలించి, ఆ తర్వాత చెక్కతో చేసిన కదిలే క్యాబిన్లను కూడా రష్యాలోకి చేరవేశారు. ఈ క్యాబిన్లను ట్రక్కులపై అమర్చి, వాటి పైకప్పుల కింద డ్రోన్లను దాచిపెట్టారు. దాడి సమయంలో, నిర్దేశిత సిగ్నల్ అందిన వెంటనే ఈ క్యాబిన్ల పైకప్పులు రిమోట్ కంట్రోల్ ద్వారా తెరుచుకున్నాయి. దీంతో డజన్ల కొద్దీ డ్రోన్లు నేరుగా ట్రక్కుల పైనుంచే గాల్లోకి లేచి, సమీపంలోని రష్యా వైమానిక స్థావరాలపై విరుచుకుపడ్డాయని భద్రతా నిపుణురాలు మరియా అవదీవా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. "ఇలాంటి ఆపరేషన్ మునుపెన్నడూ జరగలేదు. రష్యా ఇకపై ఈ బాంబర్లను తయారు చేయలేదు, ఇది వారికి భారీ నష్టం" అని ఆమె వ్యాఖ్యానించారు.

"రష్యాలో శత్రువుల వ్యూహాత్మక బాంబర్లు పెద్దఎత్తున తగలబడుతున్నాయి" అని ఉక్రెయిన్ రహస్య సంస్థ ఎస్‌బీయూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. శత్రు బాంబర్ విమానాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఈ భారీ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఈ దాడుల ద్వారా రష్యాకు 2 బిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లిందని ఉక్రెయిన్ అంచనా వేస్తోంది. ఉత్తరాన మర్మాన్స్క్ నుంచి తూర్పున సైబీరియా వరకు, మధ్య రష్యాలోని ఇవనోవో, రియాజాన్ ప్రాంతాలతో పాటు తూర్పున అమూర్ రీజియన్‌లోని వైమానిక క్షేత్రాలను లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ఈ దాడుల్లో టీయూ-95 వ్యూహాత్మక బాంబర్లు, టీయూ-22ఎం3 సూపర్ సోనిక్ సుదూర బాంబర్లు, ఏ-50 ముందస్తు హెచ్చరిక మరియు నియంత్రణ విమానాలు వంటి కీలక వైమానిక ఆస్తులు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ వర్గాలు చెబుతున్నాయి.

రష్యా ప్రతిస్పందన,,, మరోవైపు, తమ వైమానిక స్థావరాలపై దాడులు జరిగిన విషయాన్ని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. మర్మాన్స్క్, ఇవనోవో, రియాజాన్, ఇర్కుట్స్క్, అమూర్ ప్రాంతాల్లోని వైమానిక క్షేత్రాలు లక్ష్యంగా దాడులు జరిగాయని, అయితే వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపింది. ఈ ఘటనలో విమానాలకు కొంత "భౌతిక నష్టం" వాటిల్లిందని అంగీకరించినప్పటికీ, నష్టం వివరాలను వెల్లడించలేదు. ఈ దాడుల ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచే ఆస్కారం ఉంది. ఉక్రెయిన్ చేపట్టిన ఈ సాహసోపేతమైన, వినూత్న దాడి వ్యూహం సైనిక నిపుణులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# ముస్లిం ఓట్ల కోసమే బుజ్జగింపు రాజకీయాలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం ముస్లింల ఓట్ల కోసమే ఆపరేషన్ సిందూర్‌ను, వక్ఫ్ సవరణ బిల్లును గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం కోల్‌కతాలో బీజేపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో అమిత్ షా ప్రసంగించారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మమతా బెనర్జీ శకం 2026లో ముగుస్తుందని తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకిస్తున్న ముఖ్యమంత్రికి మహిళలు తగిన గుణపాఠం నేర్పడం ఖాయమని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నరేంద్ర మోదీ ప్రభుత్వం అణచివేయడాన్ని మమతా బెనర్జీ భరించలేపోతున్నారని విమర్శించారు. ఓటు బ్యాంక్‌ను కాపాడుకొనేందుకు ఎంతకైనా దిగజారుతున్నారని ఆక్షేపించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో పశ్చిమబెంగాల్ వ్యక్తులు కూడా మరణించారని, అయినప్పటికీ మమతా బెనర్జీ నోరెత్తలేదని తప్పుపట్టారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన హింసాకాండ వెనుక తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ హస్త ఉందని అమిత్ షా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతోనే బంగ్లాదేశ్ నుంచి బెంగాల్‌లోకి అక్రమ వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. వసలదార్ల కోసం సరిహద్దులు తెరిచేశారని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కేవలం రాష్ట్ర భవిష్యత్తుతోనే కాకుండా.. దేశ భద్రతతో ముడిపడి ఉన్నాయని అమిత్ షా స్పష్టంచేశారు. బంగ్లాదేశ్ నుంచి వలసలను ఆపే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఎన్నికల్లో హింసను ఆశ్రయించకుండా డిపాజిట్లు అయినా తెచ్చుకోలగరా? అని మమతా బెనర్జీకి సవాలు విసిరారు. ఇదిలా ఉండగా, అమిత్ షా ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఖండించింది. సరిహద్దుల రక్షణ కేంద్ర హోంశాఖ పరిధిలోనే ఉంటుందని గుర్తుచేసింది. బంగ్లాదేశ్ నుంచి వలసదార్లు రాకుండా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది.

## గాజాలో అన్నార్తులపైకి కాల్పులు

# 31 మంది మృతి

### 170 మందికి పైగా గాయాలు

రఫా (గాజా స్ట్రిప్): గాజాలో మాటలకందని ఘోరం చోటుచేసుకుంది. అన్నార్తులపై ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. ఐరాస సాయాన్ని కాదని అమెరికా దన్నుతో గాజా లో ఇజ్రాయెల్ స్వయంగా సహాయ కేంద్రాలను మొదలుపెట్టడం తెలిసిందే. వాటినుంచి ఆహారం తెచ్చుకోవడానికి వెళ్తున్న వారిపై తూటాల వర్షం కురిపించింది. ఆ కాల్పుల్లో 31 మంది పాలస్తీనావాసులు బలయ్యారు. కనీసం 170 మందికి పైగానే గాయపడ్డట్టు హమాస్ వర్గాలు వివరించాయి. సహాయ కేంద్రానికి కిలోమీటర్ దూరంలో ఈ దారుణం జరిగినట్టు గాజా ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ప్రత్యక్ష సాక్షులు కూడా తెలిపారు. దీనిపై అంతర్జాతీయంగా దుమారం రేగుతుండటంతో ఇజ్రాయెల్ తీవ్ర ఇరకాటంలో పడింది. అలాంటి ఉదంతమేదీ ఇప్పటిదాకా తమ దృష్టికి రాలేదని నెతన్యాహు ప్రభుత్వం చెప్పుకొచ్చింది. దీనిపై దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొంది.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలి

కవాడిగూడ (హైదరా బాద్): కేంద్ర ప్రభు త్వం ఇటీవల తీసుకు వచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవా లని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం 2025ని వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్కు వద్ద పెద్ద ఎత్తున ధర్నా, భారీ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఎంఐఎం శాసన సభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్‌లా బోర్డు అధ్యక్షుడు మౌలానా సయిపుల్లా రహమానీ, ఎంఐఎం ఎమ్మెల్యేలు, పర్సనల్‌లా బోర్డు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ మత పెద్దలు ఈ ఉద్యమాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దీనికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, అదే విధంగా ముస్లిం సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. పర్సనల్‌లా బోర్డు అధ్యక్షుడు మౌలానా సయిపుల్లా రహమానీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ముస్లింల వ్యక్తిగత హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులు, ఆదివాసీలు, ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
సోమవారం -02-జూన్-2025

## పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన... మడకశిర యువకులు...



మడకశిర జనం రిపోర్టర్:- హిందూపూర్ లో గల పట్టు పరిశ్రమల శాఖలో పనిచేస్తున్న ఎ. సి. రామాంజనేయులు (అసిస్టెంట్ సిరికల్చర్ ఆఫీసర్) శనివారం నాడు పదవీ విరమణ పొందినారు.ఉద్యోగం వచ్చినప్పుడు నుంచి ప్రతి ఒక్క ఉద్యోగితో కలిసి మెలిసి పనిచేశారని తోటి ఉద్యోగులు తెలిపారు.ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు కోలాహలంగా శుభాకాంక్షలు తెలిపారు. పట్టు పరిశ్రమ శాఖలో పనిచేయడం ఆనందంగా ఉందని రామాంజనేయులు తెలిపారు. తోటి ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఆదివారం నాడు విందులో భాగంగా మడకశిర పట్టణ యువకులు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కియా ఉద్యోగి మారుతి, ఎస్సీసెల్ కమిటీ కార్య దర్శిలు పవన్, సంతోష్,తనోజ్, హరీష్, అగ్రికల్చర్ మార్కెట్ ఉద్యోగి ఎన్.రాజశేఖర్, ఆడిటర్ అక్రమ్, నాగేంద్ర, శంకర్, దివాకర్(పులి),మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి

### వామపక్ష పార్టీల నేతల డిమాండ్



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): మావోయిస్టులపై చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఎం, సిపిఐ నాయకులు ప్రసాద్ రాజు, రాబర్ట్, మోషె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అత్యధిక గృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు అలాగే బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల సంపదను కార్పొరేట్లకు తాకట్టు పెట్టేందుకే ఆపరేషన్ కగార్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిందని ఆరోపించారు. ఆదివాసులకు అండగా ఉంటున్న మావోయిస్టు అంతమొందించడం కోసం డెడ్లైన్ ప్రకటించి బూటకపు ఎన్కౌంటర్లు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని సంపదను దూసుకుపోయే వాళ్లకు భారతదేశ ఖనిజ సంపదను అప్పజెప్పడం కోసం ఆదివాసీల పోరాటాలను అణిచివేస్తుందని ఎన్కౌంటర్ల పేర్లతో ఆదివాసీలను చంపడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం ఆదివాసుల హక్కుల కోసం కనీస సంపాదన కాపాడుకునేందుకు ప్రజా హక్కుల పరిరక్షణ కోసం నిలబడి పోరాటం చేస్తున్న మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని వారు అన్నారు. దేశంలోని కార్మిక కర్షక సంపదను దోచుకుపోతున్న కార్పొరేట్ శక్తులకు అండగా ఉంటూ ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తున్న ఈ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. శ్రమను నమ్ముకుని పని చేస్తున్న సామాన్య ప్రజానీకానికి హక్కులు లేకుండా చేస్తున్నదని మోడీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మాయబోయిస్టులపై ఆదివాసులపై జరుపుతున్న దాడులను ఎన్కౌంటర్లను ఆపి వారితో ఛాతి చర్చలు జరిపి సమాజంలో శాంతి నిలపకల్పాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రేషన్ పంపిణిలో ఏ పి ట్రైకార్ చైర్మన్ పారదర్శకతే మా ప్రభుత్వ లక్ష్యం



కుక్కునూరు: ( జనం రిపోర్టర్ ) : కుక్కునూరు మండలంలోని కుక్కునూరు మూడవ నెంబర్ రేషన్ షాప్ లో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని ప్రజలకు నిత్యావసర సరుకులను అందచేశారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బియ్యం,పంచదార, కందిపప్పు రేషన్ డిపో వద్దకు వెళ్లి ఒకటవ తారీకు నుండి పదిహేనోవ తారీకు లోపల నిత్యావసర సరుకులు తెచ్చుకోవచ్చని మరియు వృద్ధులకు,వికలాంగులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం డీలర్ లేదా వారి సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి సరుకులు వారికి అందజేస్తారని తెలిపారు, కూటమి ప్రభుత్వ పాలనలో పారదర్శకంగా ప్రజలకు పరిపాలనను అందించేందుకు ప్రభుత్వం ఈయొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు, రేషన్ డీలర్లు కూడా ప్రభుత్వ విధానాలను తూచ తప్పకుండా పాటించాలని కోరారు, ఈ



కార్యక్రమంలో వారి వెంట కుక్కునూరు మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి, యుగంధర్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కోటగిరి, సత్యనారాయణ,మడకం నాగేశ్వరావు, చుంచు సత్యనారాయణ, రమణ, బీజేపీ నాయకులు వాడపల్లి రత్నాచారి, టీడీపీ ఉప సర్పంచ్ పిచుకుల రాజు, సత్యనారాయణ,వెంకన్న బాబు జనసేన ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ,జనసేన నాయకులు మోదుంపురపు,వెంకన్నబాబు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఇండ్ల స్థలాలు సాధించేంత వరకు పోరాడుతాం,



పెదకాకాని ( జనం రిపోర్టర్ ): పెదకాకాని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈరోజు గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ సందర్భంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే పట్నాలలో రెండు సెంట్లు పల్లెలో మూడు సెంట్లు ఇవ్వటంతో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడమే కాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడంతో పాటు మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేయటం జరిగిందన్నారు ఆ జీవో ప్రకారం అర్హులైన నిరుపేదలకు పల్లెలలో మూడు సెంట్లు పట్నాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు పెరిగిన గృహోపకరణాల ధరలను దృష్టిలో ఉంచుకొని గృహనిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం పెదకాకాని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి అర్హులైన అర్జీదారులు మండల కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ బాధితుల సంఘం కార్యదర్శి కేతినేని ఆగస్టు దర్శి లింగారావు కె శ్రీనివాసరావు కోటేశ్వరరావు బి మోజెస్ బాబు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన 10 వాహనాలు జూన్ 4న. వేలం....

## -పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 01- పెద్దపల్లి// వివిధ కేసులలో పట్టుబడిన 10 వాహనాలను జూన్ 4న. ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ బందారికుంట లో వేలం వేస్తున్నట్లు పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేయు వాహనాలలో టివిఎస్ స్టార్ సిటీ, టాటా సుమో, టి.వి.ఎస్ ఎక్సెల్, హీరో గ్లామర్, హెూండా యాక్టివా, హెూండా షైన్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, హీరో హెూండా ప్యాషన్ ప్లస్, హెూండా ప్యాషన్ ప్లస్, టీవీఎస్ ఎక్సెల్, టీవీఎస్ సుజుకి మ్యాక్స్ వంటి వాహనాలు స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు.వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు జూన్ 4న. ఉదయం 10 గంటల లోగా ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం జూన్ 4న. ఉదయం 11 గంటలకు జరుగుతుందని , మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళలో మద్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలని పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి.....

### అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 01. పెద్దపల్లి// రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జూన్ 2న. రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో, అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న. జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని,ఉదయం 9:45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కుచేరుకుంటారని, ఉదయం 9:50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 9:51 నుంచి 9.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు.వేడుకలలో ఉదయం 10:00 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని , ఉదయం 10:11 నుంచి 10:15 వరకు పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాజ్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణు, డీసీపీ కరుణాకర్, ఏసీపీ గజ్జి కృష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల..





పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం పరిధిలోని పెదకాకాని ,చేబ్రోలు ,పొన్నూరు పట్టణ ప్రాంతంలో ఆదివారం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పలు ప్రభుత్వ రేషన్ దుకాణాలను ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టేందుకు ముఖ్యమంత్రిగా అన్న ఎన్టీఆర్ పాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేసి సంక్షేమ పాలన దిశగా రాష్ట్రాన్ని పాలించారని పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ పేదలకు కిలో రెండు రూపాయల బియ్యం పథకం, ఆరోగ్యశ్రీ, గృహ నిర్మాణ పథకాల వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా దేశానికి ఆదర్శంగా అందించాలని సూచించారు. స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. ఆయన చూపిన బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా రేషన్ షాపుల ప్రారంభించటం పేర్కొన్నారు. రేషన్ షాపు వద్ద ప్రజలు పారదర్శకంగా సరుకులు తీసుకునేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తుందని తెలిపారు. కార్డుదారులు రేషన్ షాపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితోపాటు కూటమి , రేషన్ డీలర్లు,శ్రేణులు పాల్గొన్నారు.

## అరవ చెన్నకేశవరావు తమ్ముడు పెళ్లికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్సార్ పార్టీ నాయకులు.



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : ఈరోజు ఆల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం గోమ్ము అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త ఆరవ చెన్నకేశవ రావు తమ్ముడి పెళ్ళికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ కూనవరం జడ్పీటీసీ గుజ్జ విజయబాబు మండల అధ్యక్షులు ఆల్లూరి కోటయ్య వెంకటాయిపాలెం ఎంపీటీసీ మడకం పూర్ణయ్య యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ సోడే సంతోష్ కుంజా నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత..



పొన్నూరు జూన్ 1. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలు ప్రాంతంలో సోమవారం ఉదయం 8 గ నుండి మధ్యాహ్నం 2 గం వరకు విద్యుత్ లైన్ల మరమ్మత్తుల దృష్ట్యా వడ్డీముక్కల రోడ్డు, రజక పేట ,పిబిఎన్ కాలేజ్ రోడ్డు ,సంజయ్ నగర్ కాలనీ ,రవికుమార్ కాలనీ ,గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు సరఫరా నిలిపివేయబడునని పొన్నూరు విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సరఫరా అంతరాయమునకు సహకరించవలసిందిగా వారు కోరారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం..



పొన్నూరు జూన్ 1. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘం నందు నేడు సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు మీడియాకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు.పట్టణంలోని మీ ప్రాంతాలలో ఉన్న అన్ని రకాల సమస్యలను ఈ కార్యక్రమంలో పరిష్కరించబడునని తెలిపారు.

## రైతులకు సబ్సిడీపై డ్రోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల



పొన్నూరు జూన్ 1.జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆదివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు 80% రాయితీతో కిసాన్ డ్రోన్ లు పంపిణీ చేశారు. గ్రామ రైతులు అద్దంకి శ్రీనివాసరావు, అద్దంకి శివరామయ్య, ఉయ్యూరు శ్రీనివాసరావు, బెల్లపు శ్రీను లకు అందించారు. రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి పొందాలని ఎమ్మెల్యే కోరారు. వ్యవసాయ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ జూన్ 1/ ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండలంలోని సింగంపేట గ్రామానికి చెందిన బాలా గౌడ్ సతీమణి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటుంది. బాధితురాలు చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వేల రూపాయలు ఈ క్రమంలో ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధ్యత కుటుంబానికి అందజేశారు. బాధితురాలులక్ష్మీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కి, మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి,టిపిసి అధికారులు పిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ కు రుణపడి ఉంటామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింలు గౌడ్, బాలయ్య, ఎండి రఫీ, వెంకటేష్, రఫీ, రంగన్న, అన్నమయ్య, మోహన్, ఆదాం, జైపాల్ పాల్గొన్నారు.

## కలగంటి త్రిపుర కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక కిట్ల పంపిణి



గుంటూరు ( ( జనం రిపోర్టర్ ) : గుంటూరు పట్టణంలోని నెహ్రూ నగర్ లో గుంటూరు పట్టణ కార్యదర్శి కలగంటి త్రిపుర కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, 56 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, బిట్రగుంట శ్రీనివాసరావు,తూర్పు నియోజకవర్గ ఐ.టి వింగ్ కోఆర్డినేటర్ నిశ్శంకరావు రవితేజ,చిన్ని,సాయి, కొరాది మల్లికార్జున రావు,గోపి, జనసైనికులు, వీర మహిళలు భారీ స్థాయి లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. పార్టీ లో క్రియాశీలక సభ్యులు అందరికీ ఈకిట్లును అందజేసినారు.

## : టి యు సి ఐ వనపర్తి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి. జిల్లా కోశాధికారి సి. రాజు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా వనపర్తి జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా కోశాధికారి సి.రాజు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని మాస్ లైన్ భవనంలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉమ్మడి జిల్లా లోనే అమరచింత కార్మిక ఉద్యమాలకు పోరాటాలకు కేంద్రంగా నిలిచిందన్నారు. కార్మిక వర్గ నాయకత్వం ఇక్కడ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోని జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్మిక రంగాలకు విస్తరించడానికి దోహద పడ్డాయి గత 4 దశబ్దాలుగా ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో అనేక రంగాలకు విస్తరించి కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై వివిధ రంగాల కార్మికుల్ని కూడగట్టి ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ధర్నాలు సమ్మెలు చేసి కార్మిక వర్గానికి అండగా నిలబడి ఎన్నో విజయాలు సాధించింది. కార్మిక నాయకులపై, సంఘ%శీ% పై పోలీస్ నిర్బంధాలను, అక్రమ కేసులను, యాజమాన్యం దౌర్జన్యలను ఎదుర్కొనది. ఎన్ని కష్టాలు వచ్చిన కార్మిక వర్గ శ్రేయస్సు కోసం నిలబడ్డది. దేశంలో వస్తున్న మార్పులు సైద్ధాంతికంగా పరిష్కరించడంలో వెనుకబడి, అతివాద ఆలోచనలు కలిగి ఉండడం వల్ల ఐఎఫ్ టియు ని మేము వదిలి పెట్టడం జరిగింది. వివిధ రాష్ట్రాలలో టి యు సి ఐ నిర్మాణమై కార్మికులకు నాయకత్వం వహిస్తూ రిజిస్ట్రేషన్ కలిగిఉన్నది. టి యు సి ఐ లో విలీనం కావడం జరిగింది. అందులో భాగంగానే టి యు సి ఐ విలీన సభలు జిల్లా రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించాము. వనపర్తి జిల్లాలో బీడీ, భవననిర్మాణం, గ్రామ పంచాయతీ, రైస్ మిల్, గ్రామీణ హమాలీ,మార్కెట్ హమాలీ, మిషన్ భగీరథ, ఐస్ క్రీమ్, కె జి వి బి మధ్యాహ్న భోజనం, ఆటో మోటార్స్, షాప్ వర్కర్స్, వెల్డింగ్ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్ తో పాటు వివిధ రంగాలలో పని చేసే కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి జిల్లాలో కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు కోసం, వేతనాల పెంపు కోసం, కూలీల పెంపు కోసం, కార్మిక హక్కుల కోసం చట్టాల అమలు కోసం ఎన్నో సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర మాకు ఉన్నది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తున్న టి యు సి ఐ కి ఉన్నది.కనుక జూన్ 11న అమరచింత పట్టణంలో జరిగే జిల్లా మహాసభలకు జిల్లా లోని కార్మికులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి సి రాజు, సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కె రాజన్న, టి యు సి ఐ జిల్లా నాయకులు ఎ సామెలు, భక్తరాజు, కురుమన్న, మాస్లా మని, ఆనంద్, అరునోదయ జిల్లా జిల్లా కోశాధికారి బి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## 50వ వార్డులో రేషన్ డిపో వద్ద రేషన్ పంపిణీ ప్రారంభించిన సనపల వరప్రసాద్

### జగన్మోహన్ రెడ్డి బియ్యం వాహనాలకు స్వస్తి పలికిన కూటమి ప్రభుత్వం

### ప్రజలకు అందుబాటులో 15 రోజులు పాటు రేషన్ పంపిణీ



మాధవధార ( జనం రిపోర్టర్ ) : జీవీఎంసీ 50వ వార్డు మాధవధారలో గల 53,528,652 రేషన్ డిపోల వద్ద 50వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్, విశాఖ జిల్లా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ తమ్మినేని పద్మజ,వార్డు బిజెపి అధ్యక్షులు కూన వెంకట్రావు, జనసేన అధ్యక్షులు సనపల శివసాగర్, బిజెపి నాయకులు బగాది శ్యామల చేతుల మీదుగా రేషన్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు బియ్యం వాహనాల వద్ద గంటలు తరబడి నిలబడే నిరీక్షణకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలికిందని వరప్రసాద్ అన్నారు. వైసిపి హయాంలో వేల కోట్లతో బియ్యం వాహనాలను పెట్టి ఇంటి వద్దకు



రేషన్ ఇవ్వకుండా ప్రజలకు ఎన్నో ఇబ్బందులు గురి చేశారని, అంతేకాకుండా రేషన్ డీలర్లకు కూడా రోడ్డున పడేటట్టు వైసిపి ప్రభుత్వం ప్రవర్తించిందని, ఇప్పుడు మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు రాషన్ డిపోలు వద్ద 15 రోజులు పాటు రెండు పూటలా రేషన్ తీసుకునే విధానాన్ని తీసుకొచ్చిందని కొనియాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని లబ్ధిదారులతో స్నేహపూర్వకంగా మసులుకొని వారికి నిర్ణిత సమయంలో రేషన్ పంపిణీ చేయాలని డీలర్లను వరప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తమ్మినేని లోహిత్ రావ్,నంబాళ్ల నాగరాజు,ఎన్ టి ఎస్ కుమార్, సనపల గోవిందరాజు, కంచరాన హరి,ఆర్ పి లు రామరాజ్యం శాంతి, రేషన్ డీలర్లు భాస్కరరావు లబ్ధిదారులు ఉన్నారు.

## 15 రోజులు పాటు ప్రతి రోజు రెండు పూటల చౌక ధరల దుకాణాలలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలి



బుక్కరాయ సముద్రం ( జనం రిపోర్టర్ ) : డిప్యూటీ తాహసిల్దార్ నాగరాజు పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ దుకాణలలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం, రేషన్ నుపంపిణీ చేయాలని డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు రేషన్ షాప్ డీలర్లకు సూచించారు ఆదివారం కొట్టాలపల్లి గ్రామంలో 22వ రేషన్ దుకాణం నందు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం నాలుగు నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద సరుకులను పంపిణీ చేస్తారన్నారు. దీని ద్వారా కూలి పనులకు వెళ్లిన ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళిన ప్రజలు సరుకులు తీసుకునేందుకు ఎంతో ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ అశోక్ కుమార్ పొడరాళ్ల రవీంద్ర ఎస్ నారాయణస్వామి మల్లేష్ ఓబుళపతి సూర్య ప్రకాశ్ రెడ్డి రామచంద్రారెడ్డి కేశన్న గ్రామ రెవెన్యూ అధికారి ఓబులేసు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## : "ఒక తల్లి స్మృతులు ఒక కూతురి ప్రేమ సేవకే జీవనాధారం మానవత్వానికి అద్భుతం చేసిన నూతన పాఠం!"



జూన్ 1 పొదిలి ( జనం రిపోర్టర్ ) : చలంచర్ల ధనమ్మ గారు సంతనూతలపాడు మండలం, వేములపాడు గ్రామానికి చెందిన వారు. 14వ వర్ధంతి సందర్భంగా, ఆమె కూతురు సగనబోయిన రమాదేవి గారు ఆత్మకు శాంతి చేకూర్చేలా ఒక గొప్ప దానాన్ని చేపట్టారు. ఆ తల్లి జ్ఞాపకాలే ఆమెకు స్ఫూర్తిగా మారి, భోజనం లేక తలపెట్టి తిరుగుతున్న నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టారు.ఈ రోజు పొదిలి పరిసర ప్రాంతాలన్నీ రమాదేవి గారి దయా, దాతృత్వ తత్వంతో పసిద్దాయి. ఎటు చూసినా ఆకలి తీర్చిన చిరునవ్వులు, తృప్తి కలిగిన మనసులు ఇవన్నీ రమాదేవి గారి సమర్ధ నాయకత్వాన్ని, పెద్ద మనసుని మరింతగా ప్రతిబింబించాయి.దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ తో కలసి రమాదేవి గారు చేపట్టిన ఈ ప్రయత్నం ఇది కేవలం భోజన దానం మాత్రమే కాదు. ఇది మానవత్వానికి, అమ్మగారి స్మృతులకు, ఒక కూతురి ప్రేమకు అంకితమైన ఆత్మార్పణం.మనం ఎంత గడుపుతున్నామో కంటే, ఎంత పంచుకుంటున్నామో ముఖ్యమని రమాదేవి గారు మనకు చెప్తున్నారు.మంచి మనసు ఉంటే, ఎలాంటి సౌకర్యం లేకపోయినా, అందరికీ అండగా నిలవవచ్చు.రమాదేవి గారు ఈ ఉదంతం ద్వారా చూపించిన ప్రేమ ప్రతి మనసుకి స్ఫూర్తి, ప్రతి ఇంటికి దారి చూపించే దీపం.చలంచర్ల ధనమ్మ గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనసారా కోరుకుంటూ,రమాదేవి గారి ఈ దాతృత్వానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం!

## శ్రీ రామపురం సుబ్రహ్మణ్యం గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం: హెూప్స్ అమ్మ దీవెన ఫౌండేషన్ల సమూహ కార్యాచరణ



జూన్ 1 ( జనం రిపోర్టర్ ) : తిరుపతి వాస్తవ్యులు శ్రీ రామపురం సుబ్రహ్మణ్యం గారి పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. వారి మంచి మనసును ఆచరణలో చూపిస్తూ, హెూప్స్ ఫౌండేషన్ మరియు అమ్మ దీవెన ఫౌండేషన్ సంయుక్తంగా ఈరోజు పొదిలి పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు మరియు యాచకులకు అన్నదానం నిర్వహించాయి.ఈ ఉదయం నుండి ప్రారంభమైన కార్యక్రమంలో నిరుపేదలు, పేదవారు మరియు ఆహారం కోసం ఎదురుచూస్తున్న యాచకులు భోజనాన్ని స్వీకరించి, మృదువైన చిరునవ్వులతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సుబ్రహ్మణ్యం గారి కుటుంబ సభ్యుల మంచి ఉద్దేశం స్పష్టమవుతోంది. ఇది ఒక వ్యక్తి పుట్టినరోజును మరింత అర్థవంతంగా మార్చే స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది.సమాజంలో అవసరమున్నవారిని గుర్తించి, వారికీ అవసరమైన సాయం చేయడం ద్వారా నిస్వార్థ సేవకు అంకితమయ్యే ప్రయత్నం కొనసాగుతూనే ఉంది. హెూప్స్ ఫౌండేషన్, అమ్మ దీవెన ఫౌండేషన్ లాంటి సంస్థలు అందరికీ స్ఫూర్తిగా నిలుస్తూ, ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించాయి.

## చౌక దుకాణాలు పునః ప్రారంభం

### ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు సి.రాయవరంలో చౌక దుకాణం ప్రారంభించిన ఎన్డీఏ కూటమి నాయకులు



ఏలేశ్వరం, జూన్ 01,( జనం రిపోర్టర్ )రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పునః ప్రారంభం చేస్తున్న రేషన్ డిపో ల వద్దే రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే, సత్య ప్రభ రాజా, ఆదేశం మేరకు ఏలేశ్వరం మండలం సి.రాయవరం గ్రామంలో ప్రారంభించడం జరిగింది .




కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులు, 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటివద్దకు వెళ్ళి రేషన్ సరుకులు రేషన్ డిపో డీలర్, అందించడం జరుగుతుంది. రేషన్ సరుకులు పంపిణీ అత్యంత పారదర్శకం గా నిర్వహించాలని, రేషన్ డిపో ను పునః ప్రారంభించడం అయినది ఈ కార్యక్రమంలో పలివెల వెంకటేశ్వరావు,పలివెల శ్రీనివాస్,దూలం శ్రీ రాంబాబు, ఒమ్మి రవణ,కోన సత్తిబాబు,ఈపి ప్రసాద్,డీలర్ కేశరపు రాజుబాబుఎన్డీఏ కూటమి శ్రేణులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ముస్లిం యువతి వివాహానికి జెకేసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ 25000 వితరణ



ఎటపాక.. ( జనం రిపోర్టర్ ) : భద్రాచలం లోని జగదీష్ కాలనీకి చెందిన మొహమ్మద్ జలాలుద్దీన్ కుమార్తె సోఫియా నిఖా నిమిత్తం ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ను సంప్రదించారు. నిఖా ఖర్చులకు ట్రస్ట్ ద్వారా జమాల్ ఖాన్ జలాలుద్దీన్ కు 25 వేల రూపాయల నగదును ఆదివారం అందజేశారు. కుద్దూస్ మసీద్ ఈద్గా వద్ద ఈనెల 15వ తేదీన నిఖా నిర్వహించ తల పెట్టినారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఒక పేద ముస్లిం యువతి నిఖా కోసం ఎవరైనా సరే తన వంతు సహాయంగా సహాయం చేసినట్లయితే వారికి అల్లాహ్ హజ్ చేసి వచ్చినంత పుణ్యం కలుగుతుందని ఆర్థిక ఇబ్బందుల వలన ఎంతోమంది యువతులు నిఖాలు కాకుండానే ఇళ్లలో ఉన్నారని ఇలా ప్రతి ఒక్కరు పేద



మధ్యతరగతి వారికి నిఖా కొరకు సహాయం చేసినట్లయితే ఎంతోమంది ఆర్థిక ఇబ్బందుల నుండి విముక్తి పొందుతారని అల్లా తాలా నిఖ ను విధిగా చేసుకోవాలని అల్లా చూపిన మార్గంలో అందరూ పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎండి జావేద్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా ఎ ఆదిలక్ష్మి బాధ్యతలు స్వీకరణ.



రాజవొమ్మంగి, జూన్ 1 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఆదివారం ఆరుమెల్లి ఆదిలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు తొలుత ఆమెకు పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ పుష్పగుచ్ఛాలు అందజేసి పాఠశాలలోకి సాదరంగా ఆహ్వానించారు ఆమె రాజోలు గర్ల్స్ జెడ్పీ హైస్కూల్ నుంచి రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్ కి బదిలీ అయినట్లు ఆమె అన్నారు ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన డి వి గోపాలకృష్ణ కోనసీమ జిల్లా కాలేరు హైస్కూల్ కి బదిలీ అయినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చప్పా సత్యనారాయణ, శివకృష్ణ,రమణ,ఆశ, తదితరులు ఉన్నారు

## రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ. గొల్లపూడి పెద్దిరాజు



రాజవొమ్మంగి, జూన్ 1 జనం రిపోర్టర్:రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని జిసిసి సంస్థ ద్వారా (గిరిజన కార్పొరేషన్) తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన ఆదివారం స్థానిక సంత మార్కెట్, ఆంజనేయస్వామి గుడి వీధి రేషన్ డిపోల్లో సేల్స్ మేనేజర్స్ ద్వారా స్థానిక ప్రజలకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో పెద్దిరాజు మాట్లాడుతూ రేషన్ సరుకులు పంపిణీలో అవినీతికి తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు రేషన్ డిపో సెల్స్ మేనేజర్లు డిపోల వద్ద ఇక నుంచి ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఉదయం 8గం.లనుంచి మధ్యాహ్నం 12 గం.లవరకు, సాయంత్రం 4గం.ల నుంచి రాత్రి 8గం.ల సమయం వరకు రేషన్ డిపోల వద్ద వచ్చి రేషన్ సరుకులు స్థానిక ప్రజలు తీసుకోవచ్చని తెలియజేశారు ఈకార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## కూటమిపాలనలో సతికెలపడ్డ సూపర్ సిక్స్

### జూన్ నెల జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### జడ్పిటిసి గుజ్జ విజయ వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాసు.



ఎటపాక జూన్ 1 ( జనం రిపోర్టర్ ) : కూనవరం కూటమి పాలనలో సూపర్ సిక్స్ పథకాలు సతికెల పడ్డాయని ఎక్కడ అమలకు నోచుకోలేదని జెడ్పిటిసి గుజ్జా విజయ వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాసు ఆరోపించారుఆదివారం నాడు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో జడ్పిటిసి విజయ మరియదాసు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్కటి అమలకు నోచుకోలేదని విమర్శించారు సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చి పేదలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేక వైసిపి నాయకులు పై తప్పుడు కేసులు



పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు ప్రజలను మోసం చేశారని అన్నారు మహిళలకు ఉచిత బస్సు తల్లికి వందనం నిరుద్యోగ భృతి రైతు భరోసా పథకాలకు మంగళం పలికారని విమర్శించారు ప్రతి ఇంటికి పేదలకు అందించే రేషన్ పంపిణీ పథకాని నిర్వీర్యం చేశారని వాహనదారులను రోడ్డున పడేశారని అన్నారు వాలంటరీలకు 10000 ఇస్తానని వారిని రోడ్డున పడేసిన ఘనత బాబుకే దక్కిందన్నారు ఓటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల నాలుగున వెన్నుపోటు దినం కార్యక్రమం జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈనెల 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు దీకొండ గంగాధర్ అరవ వెంకట రామారావు ఇంటి పూర్ణానందం గుజ్జా బాబు నోముల కొండలరావు అరవా దివాకర్ పునుగుపాటి భరతమూర్తి సోడా వెంకటేష్ కరక రాజ్ కుమారు తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్ల గ్రామంలో రేషన్ పంపిణి కార్యక్రమం...



లింగపాలెం, ( జనం రిపోర్టర్ ) : ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం కూటమి ప్రభుత్వం,సొంగా రోషన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామంలో రేషన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను,నాయకులు గాలంకి కుటుంబరావు,మాజీ సర్పంచ్ చిలుకుబత్తుల ప్రభాకరరావు,బీజేపీ నాయకులు దారావత్ సాయి,పచ్చిగోళ్ల పండు,యదాల అశోక్, ముళ్ళపూడి పండు, కోలేటి రవి,పొదిల రవి,పచ్చిగోళ్ల వెంకటేశ్వరరావు, యాదాల డేవిడ్,చిలుకుబత్తుల రవి,సోదిమళ్ల కిరణ్ బాబు,యాదాల నాగరాజు,పచ్చిగోళ్ల రాజారావు,పచ్చిగోళ్ల ఆనంద్,లింగాల సందీప్,వేల్పుల నరేష్, లక్కపాము సుధీర్.ఈ కార్యక్రమంలో వీఆర్వో అప్పారావు,రేషన్ డీలర్ పల్లి లక్ష్మీ ప్రసన్న,వీఆర్ఏ లు, గ్రామ పార్టీ నాయకులు,కూటమి నాయకులు,గ్రామస్తులు,కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్ ఆర్ కే చారిటి ఫౌండేషన్

### ఆధ్వర్యంలో తహసీల్దార్ చేతుల మీదుగా పేదలకు చీరల పంపిణి




వేలేరుపాడు: ( జనం రిపోర్టర్ ): వేలేరుపాడు మండలంలోని ఎస్ ఆర్ కే చారిటీ ఫౌండేషన్ ద్వారా మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూ ఉంది అందులో భాగంగా ఆదివారం వేలేరుపాడు మండలంలోని పాత పూచిరాల , నాగులగూడెం, శివకాశీపురం గ్రామాలలోని కొంతమంది వృద్ధులకు వేలేరుపాడు మండల తహసిల్దార్ డివి సత్యనారాయణ చేతుల మీదగా చీరలను పంచి పెట్టారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో ఎస్ ఆర్ కే చారిటీ ముందుకు నడవాలని కోరుకుంటున్నట్లు తహసిల్దార్ డి. వి సత్యనారాయణ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కే చారిటీ ఫౌండర్ దాసరి, శివరామకృష్ణ, దాసరి సీతమ్మ, దాసరి,లిఖిత, దాసరి,శ్రీలత పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగను కలిసిన దుర్గ ప్రసాద్ మాదిగ




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కాళోజి కళాక్షేత్రంలో ఎంజెఎఫ్ ఉపాధ్యక్షుడు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ కలవడం జరిగింద 65 డివిజన్ ఎల్లాపూర్ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాదిగ మాట్లాడుతూ జాతి కోసం 30 సంవత్సరాల పోరాటంలో ఇటీవల రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అందుకున్న నేపథ్యంలో కాళోజీ కళాక్షేత్రంలో వరంగల్ జిల్లాకే తమ అన్ని వర్గాల జాతులతో సంతోషంగా ఆనందాన్ని పంచుకోవడం జరిగింది సామాజిక న్యాయం కోసం అల్పెరుగని పోరాటంతో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి విహెచ్పిఎస్ అనుబంధ సంఘాలతో తన కుటుంబ సభ్యులతో సహా ఆనందాన్ని పాలుపంచుకున్నారు

## సి. ఏ.టీ. ప్రవేశ పరీక్షలో .

### ఉదయ్ పూర్ ఐ.ఐ.ఏం లో సీటు సాధించిన నవాబుపేట్ విద్యార్థి :....



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):దేశ వ్యాప్తంగా జరిగిన సీ ఏ టీ ప్రవేశ పరీక్షలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బొయిని సమ్మయ్య గారి కుమారుడు బోయిని ప్రణయ్ రాజస్తాన్ లో కల ఎంతో ప్రతిష్టాత్మకమైన.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో . మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో . సీ. ఏ. టీ ప్రవేశ పరీక్ష ద్వారా సీటు సాధించడం జరిగింది. ఒక దళిత బిడ్డ అంతా గొప్ప యూనివర్సిటీలో సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు . ఐ. ఐ. ఎం కాలేజీలు దేశం లో ముప్పై మాత్రమే ఉండగా తెలంగాణలో ఒక్కటి కూడా లేదు ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నం లో ఒకటి ఉంది ఇంత పోటీ ప్రపంచం లో చాల కష్టపడి చదివి మంచి కాలేజీలో సీటు సాధించడం పట్ల ప్రణయ్ ఎంతగానో సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తన తండ్రి తన చదువుకోసం అహర్నిశలు కష్టపడుతున్నారని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండి నా తండ్రి కన్న కలలను నిజం చేయడానికి అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానని అన్నాడు ... ఇదిలా ఉండగా ఉదయ్ పూర్ ఇన్స్టిట్యూట్ లో మండలం నుండి సీటు సంపాదించిన మొదటి విద్యార్థిగా ప్రణయ్ ఉండటం పట్ల గ్రామస్థులు కుటుంబ సభ్యులు మిత్రులు అంబేద్కర్ సంఘా నాయకులు అభినందించారు...

## ఇందుర్తి పాలకేంద్రంలో ఇద్దరు డైరెక్టర్లు ఎన్నిక...

### డైరెక్టర్లుగా చింతపుల సాయన్న,చేల్పూరి సదానందంలు ఎన్నిక...




చిగురువామిడి(జనం రిపోర్టర్):మండలంలోని ఇందుర్తి గ్రామంలోని కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంస్థలో ఇద్దరు డైరెక్టర్లను ఎన్నుకున్నట్టు కరీంనగర్ డెయిరీ రూట్ సూపర్వైజర్ అప్పాల మల్లయ్య తెలిపారు.ఆదివారం పాలకేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎంసిసి మేనేజర్ చింతపూల నాగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మేనేజర్ నాగయ్య మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంపొందించుకొని మరింతగా అభివృద్ధి సాధించాలని తెలిపారు.పాల కేంద్రంలో పాల ఉత్పత్తిదారుల ఆకాంక్షలకు అనుగుణంగా సమావేశాలు నిర్వహిస్తూ పాల కేంద్రం అభివృద్ధికి పరస్పరం సహకరించుకోవాలన్నారు. గెలుపొందిన చింతపూల సాయన్నను,చేల్పూరి సదానందములను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న పాల ఉత్పత్తిదారులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. చింతపుల సాయన్న 4సార్లు డైరెక్టర్ గా గెలిచి 20సంవత్సరాలుగా పాల ఉత్పత్తిదారులకు సేవలు అందిస్తున్నారని వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వీర్ల సుగుణ,పోతరవేణి మహేష్, తీగల దశరథం,చింతపుల సాయిలు,చింతపూల లక్ష్మయ్య, హనుమల్ల రాజిరెడ్డి,మాజీ డైరెక్టర్లు పాల ఉత్పత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగ విరమణ

### ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): క్రైమ్స్ డీసీపీ జనార్ధన్ నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు.నేడు డీసీపీగా పదవీ విరమణ చేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీ బి.జనార్ధన్ నీ ఎర్రగట్టు గుట్ట కెఎల్ న్ గార్డెన్స్ నందు ఘనంగా శాలువాతో సత్కరించి బుద్ధుడి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఎస్.ఐ పోలీస్ శాఖలో చేరి నేడు డీసీపీ హోదా పదవీవిరమణ చేస్తూ, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించి నేటి తరం పోలీసులు డీసీపీ జనార్ధన్ ఆదర్శ నియమన్నారుఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇంతియాజ్, వీసం సురేందర్ రెడ్డి, రిటైర్ పోలీస్ మిత్రులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## గునుకులపల్లెలో ఘనంగా పోచమ్మ బోనాలు..

### పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు..




చిగురుమామిడి( జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లే గ్రామంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పోచమ్మ తల్లికి బోనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనం నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్లు,బైండ్ల వారి ఆటల మధ్య శివసత్తుల పూనకాలతో గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని,గొడ్డుగోదా సల్లంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా చిన్న పెద్ద తేడా లేకుండా బంధువులతో కలిసి అమ్మ వారినిదర్శించుకున్నారు. ఆలయం ముందు పట్నం వేసి పోచమ్మ తల్లి చరిత్రను భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,తాజామాజీ సర్పంచ్ గుణుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంజుల మహేందర్ రెడ్డి,సన్నీళ్ల మల్లేశం, వెన్నం రాజిరెడ్డి,గునుకుల రాజేశ్వర్ రెడ్డి,గునుకుల చంద్రశేఖర్ రెడ్డి,గునుకుల సురేందర్ రెడ్డి,సన్నీల్ల శ్రీనివాస్,గునుకుల రాజిరెడ్డి,గునుకుల లక్ష్మారెడ్డి,బత్తిని నారాయణ గౌడ్,కరివేద రవీందర్ రెడ్డి,వేన్నం తిరుపతిరెడ్డి,ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,గునుకుల కమలాకర్ రెడ్డి, కాంతాల కిషన్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి,శివారెడ్డి, సునీల్ రెడ్డి,కరివేద జగ్గారెడ్డి,కాంతాల రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి,మాజీ సర్పంచ్ సాదా శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు..

### సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు...

### ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపు...



చిగురుమామిడి( జనం రిపోర్టర్):కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం అదివారం భక్తులతో కిటకిటలాడింది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి




దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురుజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్దిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ కు పోలీసు సేవా పథకం...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 01.పెద్దపల్లి// రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ సేవ పథకాలను ప్రకటిస్తూ, కేంద్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ కు పోలీసు సేవా పథకం ప్రకటించింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న మరి కొంత మంది పోలీసులను సైతం వివిధ పథకాలకు ఎంపిక చేసింది.

## గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బందిపడ్డారు

## ప్రజలను ఎండలో నిలబెట్టి సరుకులు పంపిణీ చేశారు

### ప్రజల బాధలను కూటమి ప్రభుత్వం గుర్తించింది.. ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా సరుకులు పంపిణీ చేస్తాం ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, జూన్ 1 ( జనం రిపోర్టర్ ) : రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆ క్రమంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో నందిగామ పట్టణం నెహ్రు నగర్, నందిగామ మండలం అడవిరావులపాడు మరియు చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామాలలో రేషన్ ద్వారా నిత్యవసర వస్తువులను ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, గ్రామ సర్పంచ్, కూటమి నేతలు మరియు అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు.ఉదయం 8-12, సాయంత్రం 4-8 గంటల వరకు రేషన్ షాపులు పని చేస్తాయని చెప్పారు. ఈ 15 రోజుల్లో అవకాశం ఉన్న సమయాల్లో రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రజలకు కల్పించామని తెలిపారు. అలాగే 65 యేళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు తంగిరాల సౌమ్య వివరించారు. అలాగే లబ్దిదారులు.. ఎక్కడ రేషన్ కార్డు ఉంటే అక్కడికే వెళ్లి నిత్యవసర వస్తువులను తీసుకోనవసరం లేదు. సమీపంలోని రేషన్ షాపుల్లో సైతం వాటిని తీసుకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి రేషన్ పేరుతో కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో రేషన్ షాపుల ద్వారానే నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించిందన్నారు. అంతేకాకుండా.. ప్రజలు సైతం ఇదే విధానాన్ని అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని కోరారని, దీంతో కూటమి ప్రభుత్వం ఈ విధానం వైపు మొగ్గు చూపిందన్నారు. ఈ విధానాన్ని జూన్ 1వ తేదీ నుంచి చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇక ఈ రేషన్ వద్దనుకునే లబ్ధిదారులకు నగదు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిన విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా 29,760 రేషన్ డిపోల ద్వారా ఈ పంపిణీ జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తంగిరాల సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా పర్వతనేని జన్మదిన వేడుకలు

బుక్కరాయ సముద్రం(జనం రిపోర్టర్) : తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనే శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలు సర్పంచ్ లు మండల కన్వీనర్లు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల కన్వీనర్ అశోక్ కుమార్ మల్లేష్ సోమశేఖర్ ఎస్ నారాయణస్వామి బు సగాని నరేంద్ర యాదవ్ చిన్న బాబయ్య రబ్బరు గుండ నారాయణస్వామి కొట్టాలపల్లి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులపై జరుగుతున్న అత్యాకాండ, మావోయిస్టులపై ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న కాల్పులను తక్షణమే ఆపివేయాలి....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 01. మావోయిస్టులతో శాంతి చర్చలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే జరపాలి అనే అంశం మీద పీస్ కమిటీ శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో షోయబ్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత జస్టిస్ చంద్రకుమార్ వహించారు రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే.విశ్వనాథ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న నిర్బంధాన్ని ఆదివాసులపై జరుగుతున్న అత్యాకాండ, మావోయిస్టులపై ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న కాల్పులను తక్షణమే ఆపివేయాలని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు పూనుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా పీస్ కమిటీ ఇచ్చిన పిలుపును అమలు చేసేందుకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ శక్తివంచన లేకుండా పాల్గొంటుందని తెలియజేశారు. జూన్ మూడవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు గ్రామాలలో మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో వెనక్కి తీసుకోవాలని ఆదివాసులపై మారణకాండ ఆపివేయాలని, తక్షణమే శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగాలని పిలుపునిచ్చారు. జూన్ 14వ. తేదీన రాష్ట్రస్థాయిలో ఇందిరాపార్కు లోని ధర్నా చౌక్ వద్ద శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు, నిరుద్యోగులు, మహిళలు అందరూ పెద్దఎత్తున పాల్గొనాలని



పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పిసిసి తెలంగాణ అధ్యక్షులు మహేష్ గౌడ్, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, పి.ఎల్.సి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం. హనుమేష్, ఆర్ ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు జానకి రాములు, లిబరేషన్ రాష్ట్ర నాయకులు రమేష్ రాజా, ఎస్ యు సి ఐ రాష్ట్ర నాయకులు మురహరి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, ప్రొఫెసర్ హరగోపాల్, హెచ్ఆర్ఎఫ్ నాయకులు జీవన్ కుమార్, ఎన్టీఆర్ రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి, న్యూ డెమోక్రసీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి విజయ్, పి వై ఎల్ నాయకులు ప్రదీప్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులు నివారణ. ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు




రాజవొమ్మంగి, జూన్ 1 జనం రిపోర్టర్:ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాదాన్యత ఇవ్వాలని రాజవొమ్మంగి ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు అన్నారు అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని సింగంపల్లి గ్రామంలో ఆదివారం యాంటీ మలేరియా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శుభ్రత, పరిశుభ్రత,పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని, ఫ్రై డే డ్రై డే గా పాటించాలని, ప్రతి కుటుంబం దోమ తెరలు వాడాలని, మలేరియా, డెంగీ ఫైలేరియా మెదడు వాపువ్యాధులు, బోధకాలు నుండి రక్షణ పొందాలని, దోమల నివారణ కోసం సానిటేషన్, యాంటీ లార్వా ఆపరేషన్,ఫగింగ్ కార్యాచరణ కొరకు సచివాలయం సిబ్బంది కి ఆదేశాలు ఇచ్చినట్టు తెలియ జేశారు, ఈ కార్యక్రమానికి ప్రజలు తమ పనులకు ఆటంకం రాకుండా, ఉండాలంటే ఆరోగ్య సూత్రాలు పాటించలని సర్పంచ్ సుబ్బలక్ష్మి తెలిపారు ఎస్ యు ఓ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే,దోమ తెరలు,దోమల నివారణ మందు ఎఎంసి 5% పిచికారి, ఫ్రై డే డ్రై డే ఉపయోగాలు, తెలియ జేశారు ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మామిడి పండ్ల పంపిణీతో సంతృప్తి పంచిన దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్



జూన్ 1 పొదిలి జనం రిపోర్టర్ :పొదిలి ప్రాంతంలోని దివ్యాంగులకు మరియు నిరుపేదలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరోసారి స్ఫూర్తిదాయక సేవకు శ్రీకారం చుట్టింది. ఆఫౌండేషన్ ప్రతిరోజూ భోజనం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ వస్తున్నది. దాతల సహకారంతో కడుపునిండా భోజనం అందిస్తూ, వారి ఆకలిని తీరుస్తూ, ఆశావహ ఉదయం ప్రారంభం కాని నిరుపేదలకు, దివ్యాంగులకు సహకరిస్తోంది.ఈసారి విశేషం ఏమిటంటే, ఒక గుర్తుపెట్టుకోదగిన దాత ఆత్మీయంగా "పేరు కంటే చేసే సేవ ముఖ్యమని" భావిస్తూ, తన పేరు కాకుండా ఆంజనేయ స్వామి పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించడం జరిగింది. దాతకు కృతజ్ఞతగా, ఆంజనేయ స్వామి పేరు మీద ఈ కార్యక్రమం జరిగింది. ఆ మధురమైన ఆలోచనను సాకారం చేస్తూ, మామిడి పండ్లు పంపిణీ చేయడం ద్వారా ఆహారం అందించడమే కాకుండా, వేసవిలో శరీరానికి కావాల్సిన పోషక పదార్థాలు అందించగలిగారు.ఈ మామిడి పండ్లు పొదిలి పరిసర ప్రాంతాలు మరియు మల్లవరం గ్రామం లోని దివ్యాంగులు, నిరుపేదలు, వృద్ధులు అందుకునేలా, ఆలోచనాత్మకంగా పంచిపెట్టారు. ఈ కార్యక్రమం సాక్షిగా నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమం లో కూడా ఈ పండ్లు అందించారు. మామిడి పండ్ల తీపి రుచితోపాటు, అందులో దాగిన ప్రేమ, దాతృత్వం ప్రతి ఒక్కరి హృదయాన్ని హత్తుకుంది.పెద్దలు, వృద్ధులు, దివ్యాంగులు అందరూ ఈ మామిడి పండ్లు అందుకుని, మమకారంతో "మాకు ఇవి అందించిన దాతలు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని" కోరుతూ, దాతలకు, ఫౌండేషన్ సభ్యులకు హృదయపూర్వక ఆశీర్వాదాలు తెలిపారు.సామాజిక సమానత్వానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచిన ఈ సేవా కార్యక్రమం, నిజంగా "పేరు కంటే చేసే సేవే గొప్పది" అనే సందేశాన్ని మరోసారి గుర్తుచేసింది. దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ నిరంతరం ఇలాగే ఆత్మీయతతో, సమాజానికి అండగా నిలుస్తుందని ఆశిద్దాం.

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి..!!

### కష్ట కాలంలో జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బలోపేతం కోసం కృషి చేశాడు...!!

### నికసైన కాంగ్రెస్ వాది,పార్టీలు మారలేదు:..!!

### నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: జూన్ 1 జనం రిపోర్టర్ :ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో చాలామంది



పార్టీని విడిచి వెళ్లిన రామ్మోహన్ రెడ్డి మాత్రం పార్టీని జిల్లాలో బలోపేతం చేశారు.జోన్ ల విషయంలో కూడా గతంలో వికారాబాద్ జిల్లాను జోగులాంబ గద్వాల వేశారు రామ్మోహన్ రెడ్డి పోరాట ఫలితంగా ఇప్పుడు చార్మినార్ జోన్ లో వేయడం జరిగింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి కూడా చాలాసార్లు ఆయన వాయిస్ వినిపించడం జరిగింది.ఇలా చాలా విషయాల పైన అవగాహన ఉంది కాబట్టి సబ్జెక్టు ఉన్న వాళ్ళకి మంత్రి పదవి ఇవ్వడం వలన అభివృద్ధి జరుగుతుంది. అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పైన ఆయనకు అవగాహన ఉంది. కాబట్టి అధిష్టానం ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని పార్టీకోసం కష్టపడిన నికాసైన కాంగ్రెస్ వాది రామ్మోహన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్ కుమార్, మండల నాయకులు మహేందర్ రెడ్డి ,మల్లేష్ ,జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు..!!

### నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిట్టెపు రాజశేఖర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 1 జనం రిపోర్టర్ :ఆంధ్ర పాలన నుంచి విముక్తి అయి దిన దిన అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ భారతదేశంలో ప్రజలకు అత్యున్న సేవలు అందిస్తూ ఐటి పరిశ్రమ గాని వ్యవసాయ రంగం గాని విద్యాపరంగా గాని పారిశ్రామిక పరంగా గాని శాంతి భద్రత విషయంలో గాని అన్ని రంగాలలో అన్ని రాష్ట్రాల కంటే ముందంజలో ఉంటూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటూ అభివృద్ధి కొనసాగిస్తున్నది. ఈ తెలంగాణ ప్రాంతంలో పుట్టిన ప్రజలు అందరూ ఎంతో అదృష్టవంతులుగా తెలియజేస్తున్నాము. మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కందాడ నరసింహారెడ్డి. చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఖదీర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము..!!

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు..!!

### నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందాడ నరసింహారెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 1 జనం రిపోర్టర్ :ఆంధ్ర పాలన నుంచి విముక్తి అయి దిన దిన అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ భారతదేశంలో ప్రజలకు అత్యున్న సేవలు అందిస్తూ ఐటి పరిశ్రమ గాని వ్యవసాయ రంగం గాని విద్యాపరంగా గాని పారిశ్రామిక పరంగా గాని శాంతి భద్రత విషయంలో గాని అన్ని రంగాలలో అన్ని రాష్ట్రాల కంటే ముందంజలో ఉంటూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటూ అభివృద్ధి కొనసాగిస్తున్నది. ఈ తెలంగాణ ప్రాంతంలో పుట్టిన ప్రజలు అందరూ ఎంతో అదృష్టవంతులుగా తెలియజేస్తున్నాము. మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కందాడ నరసింహారెడ్డి. చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఖదీర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

# కుక్కల ప్రభు చందుకు సన్మానం

పెదకాకానిజనం రిపోర్టర్ :పెదకాకాని ఆదివారం సిఐటియు కార్యాలయంలో కుక్కల ప్రభు చందు సన్మాన సభ జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కుక్కల ప్రభు చందు ఎంతో పేదరికం నుండి కష్టపడి పెదకాకాని హైస్కూల్ నుండి ప్రారంభమైన చదువు విజ్ఞాన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ పూర్తి చేసి రూర?ంड్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ధన్బాదు నుండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ధన్బాద్ నుండి పిహెచ్డి పట్టా పొందారు అని పీహెచ్డీ పట్టా పొందటం చాలా సంతోషంగా ఉందని అభినందనీయం అని అన్నారు అనంతరం కుక్కల ప్రభు చందు కి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోటిపల్లి సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి బాబురావు వల్లంగులు శివయ్య బురదగుంట సాంబయ్య ఆర్ వెంకటేశ్వర్లు వాళ్ళ కుటుంబ సభ్యులు సుందరయ్య కాలనీవాసులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. నవాబుపేట మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ ఖదీర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 1 జనం రిపోర్టర్ :ఆంధ్ర పాలన నుంచి విముక్తి అయి దిన దిన అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ భారతదేశంలో ప్రజలకు అత్యున్న సేవలు అందిస్తూ ఐటి పరిశ్రమ గాని వ్యవసాయ రంగం గాని విద్యాపరంగా గాని పారిశ్రామిక పరంగా గాని శాంతి భద్రత విషయంలో గాని అన్ని రంగాలలో అన్ని రాష్ట్రాల కంటే ముందంజలో ఉంటూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటూ అభివృద్ధి కొనసాగిస్తున్నది. ఈ తెలంగాణ ప్రాంతంలో పుట్టిన ప్రజలు అందరూ ఎంతో అదృష్టవంతులుగా తెలియజేస్తున్నాము. మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కందాడ నరసింహారెడ్డి,చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఖదీర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 1జనం రిపోర్టర్ : సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడినని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము తేదీ 2-6-2025 రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒకప్రకటనలో తెలిపారు.జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## రజకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, రమేష్ రజక కుటుంబాన్ని పరామర్శించిన మహబూబ్నగర్ జిల్లా కమిటీ

మహబూబ్నగర్ జిల్లా జనం రిపోర్టర్ :మిడ్జిల్ మండలం వల్లపురావు పల్లికి చెందిన చాకలి రాధా రమేష్ కుటుంబాన్ని 1-6-2025 ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా నాయకులు వారి గ్రామానికి వెళ్ళి పరామర్శించారు. గత నెల 22న రమేష్ రజక కుటుంబ సభ్యులపై భూ తగాదాలో అదే గ్రామానికి చెందిన ప్రక్క భూమికి చెందిన వ్యక్తులు అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచడం జరిగింది. ఈ ఘటనపై రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక గారు మిడ్జిల్ ఎస్సైతో ఫోన్లో మాట్లాడి తగు విధంగా న్యాయం చేయాలని కోరారు. దాడి చేసిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై హామీ ఇచ్చారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురం నాగరాజు, జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు సతీష్, మహబూబ్నగర్ పట్టణ గౌరవాధ్యక్షులు యాదేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మైబన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, నరసింహులు తదితరులు ఉన్నారు.

## అవకతవకలు నిరోధించడానికే దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్.



గుంటూరుజనం రిపోర్టర్ :- ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం దుకాణాల్లో రేషన్ అందిస్తారు : మహమ్మద్ నజీర్. - దుకాణదారులే వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి రేషన్ ఇవ్వాలి : నజీర్.రేషన్ పంపిణీలో అవకతవకలకు అవకాశం లేకుండా రేషన్ దుకాణాల ద్వారానే ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ బియ్యం, పంచదార పంపిణీ చేపట్టడం జరిగిందని శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ తెలిపారు. గుంటూరు పట్టణంలోని 55 వ డివిజన్ లో చౌకధరల దుకాణంలో రేషన్ పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం మీడియాతో మాట్లాడారు. నేటినుంచి కూటమిప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ప్రారంభించిన పంపిణీ విధానం ప్రజలకు కచ్చితంగా ఉపయోగపడుతుందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రేషన్ సరుకుల్ని దుకాణాల ద్వారానే ప్రజలకు అందించిందని, జగన్ హయాంలో ఆ పద్ధతి తీసేసి వాహనాలను ప్రవేశపెట్టారన్నారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రం ఇళ్లకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించడం జరిగిందన్నారు. మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగినప్పుడు అందుబాటులో ఉన్న కార్డుదారులకు మాత్రమే రేషన్ ఇచ్చేవారని,గత ప్రభుత్వంలో రేషన్ పంపిణీలో జరిగిన అవకతవకలు,తప్పిదాలను నివారించడానికే కూటమి ప్రభుత్వం మరలా పాత విధానాన్ని పునరుద్ధరించిందన్నారు.సాంకేతిక సమస్యలు ఎదురైనా రేషన్ పంపిణీ ఆగదు..ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా కార్డుదారులందరికీ నిర్ణీత సమయానికి రేషన్ అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, దుకాణాలకు రాలేని వారికి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాల ఇచ్చారని ఎమ్మెల్యే నజీర్ స్పష్టంచేశారు. సర్వర్ పనిచేయకపోయినా, సాంకేతిక సమస్యలు ఎదురైనా కార్డుదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీ జరగాలని ప్రభుత్వం చెప్పిందన్నారు. రాష్ట్రంలో కోటి 40లక్షలకు పైగా రేషన్ కార్డులుంటే,వాటిలో 90 లక్షల కార్డులకే కేంద్రం రేషన్ అందిస్తోందని,మిగిలిన కార్డులకు రాష్ట్రప్రభుత్వమే సొంత ఖర్చుతో అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ పంపిణీకి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలతో మాట్లాడిన నజీర్, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ జరగాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దుకాణాలకు రాలేనివారి ఇళ్లకు వెళ్లి డీలర్లే స్వయంగా రేషన్ అందించాలని నజీర్ సూచించారు.ఈ కార్యక్రమంలో 56 వ డివిజన్ ఇంచార్జి గుడిపల్లి నవీన్ కృష్ణ కన్న అడ్వకేట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళా సెక్రటరీ గుడిపల్లి వాణి, వంగర ఏడుకొండలు, వేములకొండ శ్రీనివాస్,బలరామ్, వీరిశెట్టి వినోద్,గుడిపల్లి శివాజీ, యర్రగోపు నాగేశ్వరావు మరియు 55,56 వ డివిజన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15 లీటర్లు సారాయితో వ్యక్తి అరెస్టు

రాజవొమ్మంగి, జూన్ 1 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ జడ్డంగి పోలీసు స్టేషన్ పరిధిలోని గడుఓకుర్తి గ్రామ శివారులో ముందస్తు సమాచారం మేరకు మనుగుల అప్పలరాజు అను ఆసామి సారా అమ్ముతుండగా ఎస్ఐ చినబాబు సిబ్బంది సహాయంతో అతనిని పట్టుకొని, అతని వద్ద నున్న15 లీటర్లు సారాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చినబాబు మీడియాకు వెల్లడించారు

## నేటి నుంచి విత్తన వేరుశెనగకు రిజిస్ట్రేషన్ చేసుకోండి ఏవో శ్యాం ప్రకాష్ రెడ్డి

బుక్కరాయసముద్రంజనం రిపోర్టర్ : నేటి నుంచి రైతులు విత్తన వేరుశెనగ కాయల కోసం రైతు సేవా కేంద్రాలలో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి శ్యాం ప్రకాష్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయుతితో విత్తన వేరుశనగకు రిజిస్ట్రేషన్...ఖరీఫ్ 2025 కాలానికి సంబంధించి బుక్కరాయసముద్రం మండలానికి 40% రాయితీ క్రింద వేరుశనగ 1300 %న్శ్రీం% కేటాయించామన్నారు.1.-6(1000 క్వింటాళ్ళు)2.-1812(100 క్వింటాళ్ళు)3.-1694(200క్వింటాళ్ళు) రాయితీ వేరు శనగకు సంబంధించి బుక్కరాయసముద్రం మండలంలో రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు వేరుశనగ సరఫరా చేస్తామన్నారు. వేరుశనగ కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వేరుశనగ కోసము రైతు ఆధార్ కాపీ, పట్టాదార్ పాసు పుస్తకం మొబైల్ నెంబర్ను సంబంధిత రైతు సేవ కేంద్రాల దగ్గరికి తీసుకొని రావాలన్నారు. వేరుశనగ పంపిణీ ఈ క్రింద విధముగా ఉందన్నారు 0.5 ఎకరా లోపు ఉన్న రైతుకు 30 కేజీల వేరుశనగ . 0.51-1 ఎకరా ఉండే రైతులకు 60 కేజీల వేరుశనగ (2 బస్తాలు). 1.01 ఎకరాలు పైన ఉన్న రైతుకు 90 కేజీల(3 బస్తాలు) ఇస్తామన్నారు వేరుశనగ రాయితీ వివరములు:1.30 కేజీ బ్యాగ్:- మొత్తం ధర:-.2790 /-% రాయితీ ధర :- 1116/- రైతు చెల్లించవలసిన ధర:-. 1674/-(1 బస్తా). 60 కేజీలు (2బస్తాలు):-మొత్తం ధర:-5580 /- రాయితీ ధర :-. 2232/-% రైతు చెల్లించవలసిన ధర:- 3348/-90 కేజీలు (3బస్తాలు) :-మొత్తం ధర:-%=०.8379 /- రాయితీ ధర :-%=०. 3348/-% రైతు చెల్లించవలసిన ధర:-%=०. /-5022% అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సినదిగా కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక 2006, 10 తరగతి విద్యార్థులు,



విశాఖ పెందుర్తి జనం రిపోర్టర్ :జిల్లా పరిషత్ ప్రాథమిక హై స్కూల్ విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత వాళ్లు చదివిన స్కూల్లోనే, గెట్ టుగెదర్, కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కలుసుకున్నారు.

## 10రూపాయల సొంత డబ్బులతో

### పానీపూరీ కొనుకొనితింటే ప్లేట్లోని నీళ్లను వదలకుండా తాగుతారు

ఐస్క్రీం కొంటే చివరికి మూత కూడా నాకుతారూ. కాల్చిన మాంసపు ముక్క తీసుకుంటే నలుపు (మసి)పెంకు కూడా వదలరు.అలాంటిది మనము పెళ్లిళ్లకు ,డిన్నర్లకు,దావత్లకు బర్త్డే పార్టీ లకు ఇతర వేడుకలకు వెళ్లిన తర్వాత ఆహారాన్ని ఎందుకు వృధా చేస్తారుదాని వల్ల మన హోదా ఏమైనా పెరుగుతుందా,ఒక్కొక్క ధాన్యపు గింజ ఆహారం గా మారడానికి, అది మన కడుపులోకి రావడానికి రైతుల శ్రమ, కష్టం, డబ్బు, కూలీలా చెమట చుక్కలు ఉన్నాయనేది మనం మరవ కూడదు.మన కుటుంబాలలోనే ఒక తండ్రి, తల్లి తన జీవితమంతా,ఆ ఆహారం కోసం కష్టపడి ఉండవచ్చు.ప్రపంచంలో అన్నిటికంటే బాధ"ఆకలి"ప్రతి సంవత్సరం కోట్లాదిమంది ఆహారం లేక ఆకలి చావులకు గురి అవుతున్నారు.కడుపులోకి ఎంత కావాలంటే అంత తీసుకో.ఆకలిని తీర్చుకో కానీ ఆహారం వృధా చేసి ఇతర ప్రాణుల నోటి ముద్ద దూరం చేయకు,ఇంట్లో అయినా బయట అయినా ఆహారాన్ని వృధా చేయడం మహా పాపం. డోంట్ వేస్ట్ ఫుడ్డు యచేసి ఆహారాన్ని వృధా చేయకండి.

# తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా గర్వందుల రవి గౌడ్.....

:తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ ఆదేశాల మేరకు ఆదివారం ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా కమిటీలను వేయడం జరిగింది. అందులో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒరగంటి భార్గవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షునిగా గర్వందుల రవి గౌడ్, ఉపాధ్యక్షులుగా ఉట్కూరి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాంబారీ సంతోష్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా రాగలశంకర్, ముదాం లక్ష్మీరాజం, సాన స్వామి, కొలగాని రామయ్య, కార్యదర్శులుగా కొప్పుల స్వామి, రంగు గంగయ్య, కోశాధికారిగా ఉల్లెందుల నందు లను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఏర్పడిన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని రాజకీయ చైతన్య నింపిన పార్టీ భారతదేశంలో ఒక ప్రాంతీయ పార్టీ అని, 43 సంవత్సరాల నుండి ఉంటున్న పార్టీ సమాజమే దేవాలయం ప్రజలే దేవుల్లే అనే నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీ నడివీధుల్లో అవమానాల గురవుతున్న విధానాన్ని చూసి చలించి సినిమా పరిశ్రమలో కోట్లాది రూపాయల సంపాదనను వదులుకొని ప్రజాసేవనే పరమావధిగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలు దిశల సాటిన మహా వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. వారు పార్టీ పెట్టిన అనధికారంలోనే ఘనవిజయం సాధించి తెలుగువాడి సత్తా ఏమిటో ఢిల్లీ పాలకులకు సూచించిన ధైర్యశాలి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరిచి తెలుగుదేశం పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని ముఖ్యంగా బీసీ ,ఎస్సీ, ఎస్టీ, ఆర్యవైశ్యులు నాయకత్వం వహించిన పార్టీగా ప్రజల్లో తీసుకపోవాల్సిన అవసరం కార్యకర్తల పైన ఉందని అభిప్రాయపడ్డారు. అలాగే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాల్సిన అవసరం ఉందని పార్టీని బలోపేతం చేసి మరింతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఓర గంటి భార్గవరావు, మరియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్ల శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆహ్వానం మేరకు కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు..అనంతరం శ్రీ శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు..

## ఈనెల 30 వరకు జిల్లా అంతటా పోలీస్ యాక్ట్ అమలు.. జిల్లా ఎస్పీ జానకి

:మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01-06-2025 నుండి 30-06-2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి పేర్కొన్నారు.

# నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ రాక..

తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా సోమవారము మండల పరిధిలోని మీనుగొనిపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఒక పట్టణంలో తెలిపారు. అంతకుముందు పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనాలని నాయకులు కోరారు.

## వరుస పేలుళ్లలో కూలిన బ్రిడ్జీలు, పట్టాలు తప్పిన రైళ్లు



మాస్కో : పశ్చిమ రష్యాలో అర్ధరాత్రి పేలుళ్లతో రెండు బ్రిడ్జీలు కూలిపోగా, రెండు రైళ్లు పట్టాలు తప్పాయి. ఈ ఘటనల్లో ఏడుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. ఈ 'ఉగ్రవాద చర్యలు'పై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పేలుళ్లకు గల కారణాన్ని అధికారులు వెల్లడించలేదు. రెండు పేలుళ్లు ఉక్రెయిన్ సరిహద్దులో ఉన్న రష్యన్ ప్రాంతాల్లో చోటుచేసుకున్నాయి. జూన్ 2న జరగనున్న రష్యా ఉక్రెయిన్ చర్చలకు ఒకరోజు ముందు ఈ పేలుళ్లు జరిగాయి. సమీపంలో ఉన్నాయని అన్నారు. ఉక్రెయిన్ సరిహద్దులోని బ్రయాన్స్క్ ప్రాంతంలో ఉన్న మొదటి వంతెన శనివారం ఒక ప్యాసెంజర్ రైలుపై కూలిపోవడంతో ఏడుగురు మరణించారు. క్లిమోవో-మాస్కో రైలు 388 మంది ప్రయాణికులతో వెళుతుండగా వంతెనపై పేలుడు జరిగిందని ఆ ప్రాంత గవర్నర్ అలెగ్జాండర్ బోగోమాజ్ స్థానిక మీడియాతో పేర్కొన్నారు. బ్రయాన్స్క్ వంతెన కూలిపోయిన కొన్ని గంటల తర్వాత, ఉక్రెయిన్ సరిహద్దులోని కుర్స్క్ ప్రాంతంలో వంతెన కూలిపోవడంతో మరో రైలు పట్టాలు తప్పిందని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి వంతెన కూలిపోవడంతో గూడ్స్ రైలు పట్టాలపై నుండి రహదారిపై పడిందని ఆ ప్రాంత తాత్కాలిక గవర్నర్ అలెగ్జాండర్ ఖిన్‌స్టెయిన్ ఆదివారం తెలిపారు. ఈప్రమాదంలో మంటలు చెలరేగాయని, కానీ ప్రాణ నష్టం జరగలేదని అన్నారు.

## మాజీ ప్రధాని షేక్ హసీనాపై మరో అభియోగం



ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై మరో అభియోగం నమోదైంది. 2024 విద్యార్థుల నేతృత్వంలోని తిరుగుబాటును హింసాత్మకంగా అణచివేయడంతో పాటు మానవత్వంపై క్రూరత్వం నేరాలకు సంబంధించి ఆమెపై అభియోగాన్ని మోపినట్లు ప్రాసిక్యూటర్లు ఆదివారం తెలిపారు. షేక్ హసీనాతో పాటు మరో ఇద్దరు అధికారులపై ఈ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర భద్రతా దళాలు, ఆమె రాజకీయ పార్టీ మరియు అనుబంధ సమూహాలు భారీ ప్రాణ నష్టం కలిగేలా ఆపరేషన్లు నిర్వహించాలని హసీనా నేరుగా ఆదేశించారని దర్యాప్తు నివేదికలో తేలింది. "ఈ హత్యలు ప్రణాళిక ప్రకారం జరిగాయి" అని వీడియో ఆధారాలు, వివిధ ఏజన్సీల దర్యాప్తును ఉటంకిస్తూ చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం ఆదివారం మీడియాకి తెలిపారు. ఈ కేసులో 81మందిని సాక్షులుగా చేర్చామని అన్నారు. ప్రభుత్వ అధినేతగా హసీనా, ఉద్రిక్తతల సమయంలో భద్రతా దళాల కార్యకలాపాలకు బాధ్యత వహిస్తారని పేర్కొన్నారు. ఉద్రిక్తతల్లో 1500 మంది మరణించగా, 25,000 మంది గాయపడినట్లు ఇస్లాం తెలిపారు. నిరసనకారుల ఒత్తిడితో హసీనా ఆగస్టులో అధ్యక్ష పదవికి రాజీనామా చేసి దేశాన్ని విడిచి పారిపోయారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఆమెతో పాటు కుటుంబసభ్యులు కూడా పలు అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు.

## అతి పిన్న వయస్కురాలైన ఎంపీను పెళ్లాడబోతున్న భారత క్రికెటర్




ఉత్తరప్రదేశ్: భారతదేశంలోని అతి పిన్న వయస్కురాలైన ఎంపీలలో ఒకరైన ప్రియా సరోజ్ ను భారత క్రికెటర్ రింకు సింగ్ పెళ్లాడబోతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని మఛ్లిషహర్ నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యురాలిగా (ఎంపి) ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రియా సరోజ్ జూన్ 8న క్రికెటర్ రింకు సింగ్‌తో నిశ్చితార్థం కానుంది. ఈ వేడుక లక్నోలోని ఒక హోటల్‌లో జరగనుంది.

### ప్రియా సరోజ్ ఎవరు?

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలోని కారి?యోన్ గ్రామానికి చెందిన ప్రియా, భారతదేశంలోని అతి పిన్న వయస్కురాలైన ఎంపీలలో ఒకరిగా తన హోదాను సుస్థిరం చేసుకున్నారు. ఆమె తండ్రి తుఫానీ సరోజ్ మూడుసార్లు ఎంపీగా పనిచేసి, ప్రస్తుత కెరాకట్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 2024లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రియా సమాజ్‌వాదీ పార్టీ తరుపున తొలిసారి ఎంపీగా గెలుపొందారు. ప్రత్యర్థ అభ్యర్థి బిజెపి సీనియర్ నాయకుడు బిపి సరోజ్‌ను 35,000 ఓట్లకు పైగా ఓట్లతో ఆమె ఓడించింది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చినప్పటికీ, ప్రియా ప్రారంభ కెరీర్ ఆకాంక్షలు రాజకీయాలకు దూరంగా ఉన్నాయి. "పెరిగినప్పుడు, నేను రాజకీయాల్లోకి అడుగుపెడతానని ఎప్పుడూ ఊహించలేదు" అని ప్రియా ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు ఆమె సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిని అభ్యసించారు.

## తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్..



**హైదరాబాద్, :** తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్ నిలిచింది. యూపీఎఫ్ నూతన కార్యవర్గంఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. కన్వీనర్ గా బొల్లా శివశంకర్, అడ్వైజర్ గా గట్టు రామచందర్ రావును నియమించారు. అనంతరం తెలంగాణ జాగృతి కార్యాలయంలో యూపీఎఫ్ నాయకులతో కవిత సమావేశం నిర్వహించారు. త్వరలోనే బీసీ బిల్లులు సాకారం అయ్యేందుకు కార్యచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. కాగా.. తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత వ్యవహారం సంచలనంగా మారింది. కవిత.. కేసీఆర్‌కు రాసిన లేఖతో వివాదం మొదలు కాగా.. తాజాగా చిట్ చాట్‌లో చేసిన వ్యాఖ్యలతో మరింత ముదిరింది. కవిత వ్యాఖ్యలపై తెలంగాణ రాజకీయాల్లో వాడీవేడీ చర్చ జరుగుతుంది. ఆమె పార్టీ మారుతుందంటూ జోరుగా ప్రచారం సాగుతున్న వేళ.. కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ కవిత.. నిన్న (శనివారం) కొత్త ఆఫీస్ ప్రారంభించారు. జాగృతి కార్యకలాపాలు నిర్వహించేందుకు గాను ఈ ఆఫీసును వినియోగించనున్నారు. ఆమె తన నివాసం పక్కనే కొత్త జాగృతి కార్యాలయాన్ని.. ఏర్పాటు చేశారు. అద్దె భవనంలో ఈ ఆఫీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడింది. ఈ సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయింది. ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తాం. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలి.

# చేష్టలుడిగిన ఐక్యరాజ్యసమితి



డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, ఆయన విధానాలు ఐక్యరాజ్యసమితి (యుఎన్) దాని భద్రతా మండలి, ఇతర సంస్థలు గణనీయంగా బలహీనడినాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, ఇజ్రాయెల్ -గాజా (పాలస్తీనా) సంఘర్షణలు మానవ హక్కుల ఉల్లంఘనలు, మానవ జాతి హననం వైపు దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు అమెరికా నుండి ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, ఆయుధ సహాయంతో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచంలో ఉగ్రవాదులకు నిలయాలుగా ఉన్న పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ మొదలైన దేశాల్లో వారిని పెంచి పోషించింది అమెరికానే. వారికి ఆర్థిక సహాయం చేసింది, ఆయుధాలు సమకూర్చిందీ, సైనిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందీ అమెరికానే. ఈ సంఘర్షణలలో వేలాది సైనికులు, సామాన్య పౌరులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు మరణిస్తున్నారు. గాజాలో ప్రజలు ఆకలి మంటలతో అల్లాడుతున్నారు, గాయాలతో సతమతమవుతున్నారు. ఇజ్రాయెల్ బాంబులతో వైమానిక దాడులు, అక్కడ ప్రజలకు తాగటానికి నీరు, తినటానికి ఆహారం, గాయాలకు, రోగాలకు ఔషధాలు అందకుండా చేస్తుంది. వారికి నిలువనీడ లేకుండాపోయింది. ప్రాణభయంతో వృద్ధులు, స్త్రీలు, పిసిపిల్లలతో పడుతూ, లేస్తూ పరుగులు పెడుతున్నారు. స్కూళ్లు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు ఇజ్రాయెల్ బాంబులతో ధ్వంసమయ్యాయి. ఈ ఇజ్రాయెల్ క్రూరత్వం వెనుక అండదండలు అందించేది అమెరికానే. ప్రపంచ దేశాలు మానవత్వం మరచి ఈ రెండు దేశాలను ఎదిరించలేక చేతులుకట్టుకుని, చేవచచ్చి చోద్యం చూస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఇతర సభ్యదేశాల నుండి వచ్చే వైద్య సహాయాన్ని, ఆహారాన్ని ఇజ్రాయెల్ సైన్యం రాక్షసత్వం తో అడ్డుకుంటోంది. ఈ పరిస్థితులు ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. ట్రంప్ రెండవ పర్యాయంలో అమెరికా ఐక్యరాజ్యసమితి నుండి దూరమై, దాని నిధులను గణనీయంగా తగ్గించింది. 2025 ఫిబ్రవరిలో ట్రంప్ పరిపాలన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యుఎన్‌హెచ్ఆర్‌సి) నుండి ఉపసంహరించుకుని, పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్ ఏజెన్సీ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) నిధులను నిలిపివేసింది. అమెరికా, ఐక్యరాజ్యసమితి బడ్జెట్‌లో దాదాపు 25 శాతం వాటాను సమకూర్చే ప్రధాన దాతగా, ఈ నిధుల కోతలు యుఎన్ మానవతా కార్యక్రమాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ మయన్మార్‌లో సహాయాన్ని తగ్గించవలసి వచ్చింది. భద్రతా మండలిలో అమెరికా వీటో అధికారాన్ని ఉపయోగించి, గాజాలో మానవతా కోణంలో యుద్ధ విరామం కోసం ఉద్దేశించిన ప్రతిపాదనలను అడ్డుకుంది. 2023 అక్టోబర్‌లో బ్రెజిల్ ప్రతిపాదించిన ఒక తీర్మానం, గాజాలో మానవతా సహాయానికి అవసరమైన విరామం కోసం పిలుపునిచ్చినప్పటికీ అమెరికా వీటో కారణంగా విఫలమైంది. ఈ చర్యలు ఐక్యరాష్ట్రాల సంస్థ శాంతి స్థాపన లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమవడానికి దోహదపడ్డాయి. ఇప్పుడు అమెరికా నిధులు మంజూరు చేయకపోవడంతో ఐక్యరాజ్యసమితి నిర్వీర్యం అయింది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై యుద్ధం పేరుతో పసిబిడ్డలతో సహా మానవ మారణకాండను కొనసాగిస్తున్నందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయినా తన వీటో పవర్‌తో అడ్డుకుంటుంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో ట్రంప్ పరిపాలన ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేసి రష్యాతో శాంతి చర్చలను ప్రోత్సహించింది. 2025 ఫిబ్రవరిలో అమెరికా రష్యాతో రియాద్‌లో చర్చలు జరిపింది, ఉక్రెయిన్‌ను ప్రక్కన పెట్టి. ఈ చర్యలు ఉక్రెయిన్ భూభాగ సార్వభౌమత్వాన్ని రాజీచేసే అవకాశం ఉందని విమర్శలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఐరోపాలో రక్షణ ఖర్చులు పెరిగాయి. నాటో భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని, శక్తి సరఫరాను, ఆహార భద్రతను దెబ్బతీసింది. గాజా సంఘర్షణలో, ట్రంప్ విధానాలు ఇజ్రాయెల్‌కు అనుకూలంగా, పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఉన్నాయి. 2025 ఫిబ్రవరిలో, ట్రంప్ గాజాను 'మధ్యధరా రివియెరా'గా మార్చడానికి పాలస్తీనియన్లను ఈజిప్ట్, జోర్డాన్‌కు బలవంతంగా తరలించాలని ప్రతిపాదించాడు. దీనిని ఐక్యరాజ్యసమితి సంస్థ జాతి శుద్ధీకరణగా ఖండించింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే కాక, ఈజిప్ట్, జోర్డాన్‌తో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. గాజాలో 47,552మంది పౌరులు మరణించారు. 111,629 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ కక్షకట్టి బాంబు దాడులు చేస్తూనే ఉంది, ఎవరు హితబోధ చేసినా వినే పరిస్థితిలో లేదు. ఈ యుద్ధాలు పర్యావరణ విధ్వంసాన్ని కలిగించాయి. గాజాలో 69 శాతం భవనాలు ధ్వంసమయ్యాయి. 92 శాతం గృహాలు, 88 శాతం పాఠశాలలు నాశనమయ్యాయి. బాంబు దాడులు, అలాగే ఇంధన వినియోగం వాయు కాలుష్యాన్ని పెంచాయి. ఉక్రెయిన్ యుద్ధం శక్తి సరఫరా గొలుసులను అడ్డుకుంది, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని పెంచింది, ఇది వాతావరణ మార్పులను తీవ్రతరం చేసింది. ట్రంప్ విధానాలు ఐక్యరాష్ట్రాల సంస్థను బలహీనపరిచి, ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీశాయి. అమెరికా ఏకపక్ష చర్యలు, నిధుల కోతలు, ఇజ్రాయెల్‌కు అనుకూల వైఖరి సంఘర్షణలను మరింత తీవ్రతరం చేశాయి. ఐక్యరాష్ట్రాల సంస్థ ఆదర్శాలు, లక్ష్యాలు అమలుకు నోచుకోవడం లేదు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, సభ్యదేశాలు సమష్టిగా బాధ్యత తీసుకొని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించే విధంగా శాంతి చర్చలను ప్రోత్సహించాలి. ప్రపంచ శాంతికోసం ఐక్యరాష్ట్రాల సంస్థ బలోపేతం కావాలి. లేకపోతే మానవతా సంక్షోభాలు మరింత తీవ్రమవుతాయి.

# ఆర్థిక వ్యవస్థపై అంకెల గారడీ



భారతదేశం 4 ట్రిలియన్ల డాలర్ల జిడిపి మార్క్‌ను దాటి, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది గొప్ప విజయమని వేడుక చేసుకుంటున్నారు. కానీ నిశితంగా పరిశీలిస్తే ఆనందాన్ని తగ్గించే ముఖ్యమైన ఆర్థిక సవాళ్లు వెల్లడవుతాయి. ఈ వృద్ధి చేరిక గురించి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. తక్కువ తలసరి జిడిపి ద్వారా దెబ్బతిన్న మైలురాయి భారతదేశం మొత్తం జిడిపి 1.4 బిలియన్లకు పైగా ఉన్న, అధిక జనాభాను ప్రతిబింబిస్తున్నప్పటికీ, దాని తలసరి జిడిపి వేరే కథను చెబుతుంది. భారతదేశం 2,878 డాలర్ల వద్ద ఉంది. జపాన్ 33,138 డాలర్లు, యుకె 55,000 డాలర్లు కంటే చాలా వెనుకబడి ఉంది. ఈ స్పష్టమైన అసమానత ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు సగటు పౌరుడికి చేరడం లేదని, వ్యక్తిగత శ్రేయస్సు కోట్లాది మందికి అందుబాటులో లేదు. రైతాంగం, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికమాంద్యం సంకేతాలు ఇటీవల డేటాని పరిశీలిస్తే ఆందోళనకరమైన చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. గృహ పొదుపులు ఫైనాన్షియల్ ఇయర్ 2020లో 11.61 లక్షల కోట్ల నుంచి ఫైనాన్షియల్ ఇయర్ 25లో 6.52 లక్షల కోట్లకు పడిపోయాయి. ఇది తగ్గిన ఆర్థిక భద్రతను సూచిస్తుంది. ఫైనాన్షియల్ ఇయర్ 25 లో బంగారంపై రుణాలు 71% పెరుగుదల చాలా మంది భారతీయులు ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఆస్తులు రద్దు చేస్తున్నారు అని సూచిస్తుంది. వినియోగదారు మార్కెట్ కూడా ఇబ్బందిపడుతున్నాయి. ఫైనాన్షియల్ ఇయర్ 2025లో ఆటో అమ్మకాలు 6% స్వల్పంగా పెరిగాయి. ద్విచక్ర వాహనం, వినియోగ వస్తువులు (ఎఫ్ఎంసిజి) అమ్మకాలలో మందగమనంతోపాటు, బలహీనమైన డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఆర్థిక బాధ, మానవ నష్టం ఈ సవాళ్ల మానవ నష్టం ఆందోళనకరమైనది. ఆర్థిక సంక్షోభం రోజుకు 19 ఆత్మహత్యలతో ముడిపడి ఉంది. ప్రతి గంటకు ఇద్దరు రైతులు తమ ప్రాణాలను బలిగొంటారు. ఈ గణాంకాలు వ్యవసాయంలో లోతుగా పాతుకుపోయిన సమస్యలను విస్తృతమైన ఆర్థిక ఒత్తిడిని సూచిస్తున్నాయి. అప్పు, నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి లక్ష్యంగా చేసుకున్న జోక్యాల అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. మధ్యతరగతి పోరాటాలు, తక్కువ వేతనాలు భారతదేశ మధ్యతరగతి, తరచుగా ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా పరిగణించబడుతుంది. తీవ్ర ఒత్తిడిలో ఉంది. సగటు మధ్య తరగతి ఆదాయం సంవత్సరానికి రూ. 2.6 లక్షలు (నెలకు రూ. 22,000). ఇది 1820లో వలస రాజ్యాల ముందు భారతదేశంతో పోల్చదగిన స్థాయి. ద్రవ్యోల్బణంతో కలిసిన ఈ స్తబ్దత కొనుగోలు శక్తిని తగ్గించింది. అదనంగా, భారతదేశం సగటు గంట వేతనం ప్రపంచవ్యాప్తంగా ఐదవ అత్యల్ప స్థానంలో ఉంది. ఇది నైపుణ్యం కలిగిన, నైపుణ్యం లేని కార్మికులను తక్కువ ఆదాయ చక్రంలో బంధిస్తుంది. వ్యవస్థాగత సమస్యలు కఠినమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆర్థిక కథనం వ్యవస్థాగత సవాళ్లతో మరింత క్లిష్టంగా ఉంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉద్యోగాలకు పెరుగుతున్న డిమాండ్ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర నిరుద్యోగాన్ని సూచిస్తుంది. జనాభాలో దాదాపు 60% మంది 800 మిలియన్లకు పైగా భారతీయులకు ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ విస్తృతమైన పేదరికం, ఆహార అభద్రతను హైలైట్ చేస్తుంది. సమగ్ర వృద్ధికి పిలుపు భారతదేశంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం గర్వకారణం అయినప్పటికీ, జీవన ప్రమాణాలను మెరుగుపరచకపోతే జిడిపి పరిమాణం మాత్రమే ఖాళీ కొలమానం అని నిపుణులు తెలుపుతున్నారు. ప్రజల శ్రేయస్సులో పురోగతికి సరైన అర్థం ఉండాలి.

దేశంలో కోట్లాది మంది ప్రాథమిక అవసరాల కోసం పోరాడుతుంటే, దేశం నాలుగవ పెద్ద ఆర్థిక వ్యవస్థ అయింది అని సంబరపడాలా?.విధాన నిర్ణేతలు సమగ్ర వృద్ధిని నిర్ధారించడం, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడం ఆదాయ అసమానతలను పరిష్కరించడం వంటి సవాలును ఎదుర్కొంటున్నారు. ఈ ప్రయత్నాలు లేకుండా, భారతదేశ ఆర్థిక మైలురాయి దాని పౌరుల వాస్తవాల నుండి డిస్‌కనెక్ట్ చేయబడిన గణాంకాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఆహారం, పర్యావరణం, మెరుగైన జీవనం, సాధికారత వైపు అడుగులు వేయకుండా కేవలం అంకెల గారడీ నమ్ముకొని సంబరపడితే తీవ్ర అనర్థాలకు దారితీస్తుంది. వాపును చూసుకొని బలమనుకుంటే అంతే సంగతి.

# ప్రగతికి కులవ్యవస్థే అడ్డుగోడ



'ఎస్సి, ఎస్టి, ఒబిసి ఎక్కడైతే కొన్ని హక్కులు అనుభవిస్తున్నారో అక్కడి నుంచి వారిని తొలగించే ప్రయత్నం జరుగుతున్నది. అందులో భాగంగానే పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారు. దీనిని కేవలం ప్రైవేటైజేషన్ అనుకోవద్దు. ఇది డీ దళత్ ఫికేషన్, డీ ఒబిసి ఫికేషన్ అనాలి. ఎందుకంటే ఆయా వర్గాలను అవకాశాల నుంచి దూరం చేస్తున్నారు" అని కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, రాహుల్ గాంధీ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. గత నాలుగు రోజుల క్రితం ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులతో అదే క్యాంపస్‌లో కలుసుకొని మాట్లాడుతూ, "మీరు ప్రతి చోటా భాగస్వామ్యం గురించి, అవకాశాల గురించి మాట్లాడుతున్నారు. వాటిని కల్పించే అధికారం గురించి మాట్లాడాలి. కేవలం అవకాశాల గురించి ఆలోచిస్తే ప్రయాజనం లేదు. ఉదాహరణకు విద్యార్థులుగా ఎస్సి, ఎస్టి, ఒబిసిలు చాలా మంది ఉన్నారు. కానీ ప్రొఫెసర్లలో ఎవ్వరూ లేరని మీరే చెబుతున్నారు. అటువంటప్పుడు మీరు సరైన మార్గదర్శకత్వం పొందలేరు" అని తన సమాధానంలో రాహుల్ చెప్పారు. ఈ సంభాషణ ఇప్పుడు చాలా చోట్ల చర్చనీయాంశంగా మారింది. అదే విధంగా మరొక విషయాన్ని రాహుల్‌గాంధీ, ప్రత్యేకంగా పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక వనరులున్న రంగాలు ముఖ్యంగా కార్పొరేట్లు, కాంట్రాక్టు పనుల కేవలం కొన్ని సెక్షన్ల చేతుల్లో ఉన్నాయని, ఈ విషయం లెక్కలతో సహా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో తేలిందని కూడా ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు ఎస్సి, ఎస్టి ఒబిసిలకు అవకాశాలను అందకుండా చేయడం, నిర్ణయాధికారం కలిగిన పదవుల్లో, హోదాల్లో వారికి స్థానం కల్పించకపోవడం వల్ల ఈ వర్గాలు రోజురోజుకు ఇంకా ఇంకా దిగజారిపోతున్నాయి. ఇది వాస్తవం. ముఖ్యంగా జ్ఞానానికి, ఆర్థిక రాజకీయ అధికారానికి దూరంగా ఉంచే ప్రక్రియ గత రెండు వేల ఏళ్ళుగా కొనసాగుతున్నది. భారతదేశ చరిత్రను మనం చాలా సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే ఈ విషయాలు మనం అర్థం కాగలవు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా రాజ్యం ఏలుతున్నది కుల వ్యవస్థ రక్షకులు మాత్రమే. తాము ఏ స్థానంలో ఉన్నామో ఆ స్థానాలనకు ప్రమాదం వాటిల్లకుండా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మనువాదం అనేది నాటికి, నేటికీ ఆధిపత్యంలోనే ఉన్నది. కొంత మంది మేధావులు మనుధర్మాన్ని మానవ ధర్మంలో రాజనీతి, ఆర్థిక శాస్త్రంగా పేర్కొంటూ, దానిని విమర్శించిన వాళ్ళ మీద మూకుమ్మడి దాడులు చేస్తున్నారు. కొన్ని సార్లు భౌతికంగా కూడా దాడులకు పాల్పడుతున్నారు. అయితే ఇప్పుడు ఆర్థిక వనరులకు, జ్ఞాన సముపార్జనకు, రాజకీయ హక్కుగా అవకాశం కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మనుధర్మంలో ఆ రోజు అంటరాని కులంగా చెప్పుకున్న చంఢాల జాతికి పెట్టిన ఆంక్షలను పరిశీలిస్తే మనకు ఈ కుల వ్యవస్థ వేదాలు ప్రబోధించే వర్ణవ్యవస్థ ఈనాటికి మరొక రూపంలో ఉనికిలోనే ఉన్నది. 'చంఢాల, స్వపక జాతులు ఊరి బయటనే ఉండాలి. చనిపోయిన జంతువుల మాంసాన్నే తినాలి. శవాల మీద వస్త్రాల ధరించాలి. వీరిని ఎవరూ తాకకూడదు. ఎటువంటి ఇళ్ళు, జాగా ఉండడానికి లేదు. శ్మశానాలలోనే నివసించాలి" ఇది చాలా స్పష్టంగా మనుస్మృతిలో పేర్కొన్నారు. అంటే ఒక రకంగా వీరికి ఎటువంటి జ్ఞానం, వనరులు ఉండడానికి వీలు లేదు. శూద్రులు విషయానికొస్తే, వీళ్ళు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలకు సేవ చేయడమే వీరి పరమావధి. చదువు, ఇతర విశ్వ విజ్ఞానం వీరు నేర్చుకోకూడదు. వీరికి ఎవ్వరూ బోధించకూడదు. ఇందులో వృత్తి పని వారి సేవలుంటాయి. వారి శ్రమతో మిగతా మూడు కులాలను సేవించాలి. నైపుణ్యం కలిగిన వృత్తి పని వారు ఉన్నప్పటికీ, వాటి ఆదాయ వనరుల మీద వారికి అంతగా హక్కులుండవు. అదే నేటికీ కొనసాగుతున్నది. ముఖ్యంగా భూమి, ఆర్థిక వనరులు వీరికి అందాల్సిన స్థాయిలో అందడం లేదు. ముఖ్యంగా దళితుల విషయానికొస్తే, పురాతన కాలం నుంచి ఎన్నో నిషేధాలు, ఆంక్షలు ఎదుర్కొనప్పటికీ, వాటిని అధిగమించి జీవిస్తూ ఈ సమాజాభివృద్ధికి పాటు పడుతూనే ఉన్నారు. భూమిని సాగు యోగ్యంగా చేసి, నీటి వనరులను సృష్టించి, వాటిని నిర్వహించి వ్యవసాయానికి తమ రక్తాన్ని, చెమటను అందించిన దళితులు ఇప్పటికీ భూమిని హక్కుగా పొందలేకపోతున్నారు. ఇప్పటికే ఉన్న భూములను కోల్పోతున్నారు. అంతేకాకుండా సమాజంలో సమాన హక్కులు ఉండాలని ఎన్నో ఏళ్లు ఎంతో మంది పోరాడి ఒక మార్గానికివస్తే ఆ హక్కు అందుకుందామంటే, అవి నిరుపయోగంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎస్సి, ఎస్టి, బిసిలు ఏ అవకాశాలను అందుకుందామని వస్తే అవి నిరుపయోగం అవుతున్నాయి. కొన్నికులాలు వీళ్లతో భాగస్వామ్యం పంచుకోలేక మరో ప్రపంచాన్ని సృష్టించుకుంటున్నారు. ఉదాహరణకు, 1950 రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత చట్టపరంగా అందరికీ ఒకే బడిలో చదువుకునే అవకాశం వచ్చింది. అయితే అది ఎంతో కాలం సాగలేదు. ఇరవై సంవత్సరాలు దాటిన తర్వాత ప్రభుత్వం నిర్వహించే పాఠశాలలు, కళాశాలల నుంచి వెళ్లిపోయి తమ కోసమేనన్నట్టుగా ప్రైవేటు విద్యా వ్యవస్థలను నెలకొల్పుకున్నారు. సర్కారు విద్యా సంస్థల్లో ఎస్సి, ఎస్టి, కొన్ని బిసి కులాల పిల్లలకు పరిమితమయ్యాయి. ఒకనాడు విశ్వవిద్యాలయాలు అన్ని కులాల విద్యార్థులు చదువుకునేవారు. ఇప్పుడు ప్రభుత్వం నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయాలు ఎస్సి, ఎస్టి, కొన్ని బిసి కులాలకే పరిమితం. సర్కారు విశ్వ విద్యాలయాలు నిధులు, సిబ్బంది, ఆధునిక వసతులు ఉండవు. ఆధిపత్య కులాలు చదువుకునే ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో అత్యాధునిక వసతులు ఉంటాయి. అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అందరూ ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లేవారు. అప్పుడు అవి సమర్థవంతంగా పని చేసేవి. అక్కడికి కింద కులాలవాళ్లు, తక్కువ కులాల వాళ్లు రావడం మొదలై వాళ్లు పడుకునే మంచాల మీద తాము పడుకోవడం నీచమని భావించి ప్రైవేటు వైద్య వ్యవస్థను తీసుకొచ్చారు. దానితో ప్రభుత్వ వైద్యశాలలు పనికి రాకుండా పోయాయి. ఈగలు, దోమలు, పనికిరాని పరికరాలు, పని చేయని వైద్యుల స్థావరాలుగా మారిపోయాయి. అదే విధంగా పబ్లిక్ రంగ సంస్థలు. ఎంతో కొంత చదువుకొని ఉద్యోగాలకు వస్తే 1970 ప్రాంతం వరకు అన్ని ప్రైవేటు పరిశ్రమలే. 1970 తర్వాత అప్పటి ప్రధాన మంత్రి చాలా రంగాల్లో పబ్లిక్ రంగ సంస్థలను నెలకొల్పింది. అందులో రిజర్వేషన్లు ఉండడం వల్ల ఎస్సి, ఎస్టిలు ఉద్యోగాలు పొందారు. కాని ఆ సంబరం ఎక్కువ కాలం లేదు. 1970 తర్వాత ఆర్థిక సంక్షోభం పేరు చెప్పి ప్రైవేటు రంగానికి గేట్లు తెరిచారు. 2000 సంవత్సరం తర్వాత పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వేగం పెంచారు. ఇప్పుడు అది మొత్తం పబ్లిక్ రంగ సంస్థ అనే పదం లేకుండా చేస్తునానరు. దీనితో తేలేదేమిటంటే, కుల వ్యవస్థ ప్రతిపాదించిన నిచ్చెన మెట్ల వ్యవస్థ అదే గ్రేడింగ్‌ను కొనసాగిస్తున్నది. సమాజంలో ఉన్న చట్టాలు, రాజ్యాంగ హక్కులు అన్ని కుల వ్యవస్థ శక్తి ముందు, మనుస్మృతి ప్రభావం ముందు దూదిపింజల్లా తేలిపోతున్నాయి. అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు ఈ దేశంలో కుల వ్యవస్థను నిర్మూలించకుండా ఎటువంటి ప్రగతి అనుకున్న స్థాయిలో సాధించలేమని తేలుతున్నది.

## ముస్లిం ఓటు బ్యాంకు కోసమే మమతాబెనర్జీ ఆరాటం.. "సిందూర్", "వక్ఫ్ చట్టాన్ని"పై వ్యతిరేకత..



**న్యూఢిల్లీ,:** పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి మమతా "ఆపరేషన్ సిందూర్", "వక్ఫ్ చట్టాన్ని" వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల, ముర్షిదాబాద్‌లో జరిగిన అల్లర్లు రాష్ట్ర స్పాన్సర్ చేసిందని అన్నారు. " ముస్లిం ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి, మమతా దీదీ ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించారు. అలా చేయడం ద్వారా, ఆమె ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అవమానిస్తున్నారు. 2026 (అసెంబ్లీ ఎన్నికలు)లో, ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించినందుకు రాష్ట్ర మహిళలు మమతా బెనర్జీ, తృణమూల్ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పుతారు" అని అమిత్ షా చెప్పారు. ఏప్రిల్‌లో వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముర్షిదాబాద్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు జరిగాయి. ఈ అల్లర్లలో టీఎంసీ నాయకులు పాల్గొన్నారని, అల్లర్ల సమయంలో బీఎస్ఎఫ్‌ని మోహరించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కోరినప్పటికీ, హింసను కొనసాగించేందుకే టీఎంసీ ప్రభుత్వం దానికి అనుమతించలేదు అని అమిత్ షా ఆరోపించారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లకు టీఎంసీ సహాయపడుతుందని చెప్పారు. "మమతా బెనర్జీ బంగ్లాదేశీయుల కోసం బెంగాల్ సరిహద్దులను తెరిచారు. ఆమె చొరబాట్లను ఎప్పటికీ ఆపలేరు, బిజెపి మాత్రమే దీన్ని చేయగలదు" అని అన్నారు. బీఎస్ఎఫ్ చొరబాట్లను ఆపలేకపోతుందని ఇటీవల టీఎంసీ విమర్శించిన నేపథ్యంలో, మమతా బెనర్జీ సర్కార్ బీఎస్ఎఫ్‌కి అవసరమైన భూమి ఇవ్వడం లేదని అమిత్ షా అన్నారు. తమకు భూమి ఇస్తే చొరబాట్లను ఆపేస్తామని, కానీ మమతా బెనర్జీ దీనికి ఒప్పుకోదని, అధికారంలో ఉండేందుకు చొరబాట్లను కొనసాగించాలని చూస్తోందని ఆరోపించారు.

## క్యాడర్ జాగ్రత్త..! కొందరు కోవర్టులు టీడీపీలో చేరుతున్నారు..




అమరావతి,:రాష్ట్రంలో వైషమ్యాలు సృష్టించేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది.. కొందరు కోవర్టులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు.. టీడీపీలోని చిన్న చిన్న విబేధాలకు కోవర్టులు ఆజ్యం పోస్తున్నారు.. టీడీపీ క్యాడర్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు మంత్రి కొలుసు పార్థసారథి.. నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఆయన.. నెల్లూరు నగరంలోని యాదవ్ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ప్రశంసించారు.. ఇక, టీడీపీ మహానాడు 2025లో మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన ఆరు పాలసీలు గేమ్ చేంజర్‌గా నిలవబోతున్నాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. కార్యకర్తలకు, అన్నీ వర్గాల ప్రజలకీ పార్టీని చేరువ చేసేందుకు లోకేష్ కృషి చేస్తున్నారని వెల్లడించారు.. ఐదేళ్లు కాలంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు.. అయితే, రాష్ట్రంలో వైషమ్యాలు సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తోంది.. కొందరు కోవర్టులు టీడీపీలో చేరుతున్నారు.. టీడీపీలో చిన్న చిన్న విబేధాలకు కోవర్టులు ఆజ్యం పోస్తున్నారు.. క్యాడర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.. ఇక, గత ఐదేళ్లలో తాగిన మద్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు మంత్రి కొలుసు పార్థసారథి..

## సరైన సమయంలో సరైన వ్యక్తులకు పదవులు వస్తాయి

### - ఎమ్మెల్సీ విజయశాంతి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, :**ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, విజయశాంతిలతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ రివ్యూ ముగిసింది. అనంతరం ఎమ్మెల్సీ విజయశాంతి మీడియాతో చిట్ చాట్ చేశారు. సరైన సమయంలో సరైన వ్యక్తులకు పదవులు వస్తాయని విజయశాంతి అన్నారు. ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని చెప్పారు. మొన్నటి కమిటీలలో నా పేరు లేదు అంటే.. మరో కమిటీలో అవకాశం ఉంటుందేమో అని విజయశాంతి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై మీనాక్షి నటరాజన్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. అధికార పార్టీ నేతల్లో ఉన్న విబేధాలు, వారి మధ్య నెలకొన్న సమస్యలను సరిదిద్దే పనిలో పడ్డారు మీనాక్షి. తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో వరుస మీటింగ్స్ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా నాయకులకు మీనాక్షి నటరాజన్ పలు సూచనలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు గ్రామ, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక సమస్యలపై ఆరా తీస్తున్నారు. అటు మీనాక్షి నటరాజన్ సమీక్ష సమావేశాలు కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్, నాగర్ కర్నూల్, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. పార్టీ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. మధ్యాహ్నం తర్వాత ఎమ్మెల్సీలు, ఎంపీలతో భేటీ అయ్యారు. ఇక సాయంత్రం కార్పొరేషన్ ఛైర్మన్లతో రివ్యూ చేయనున్నారు. కొన్ని రోజులుగా గ్రౌండ్ లెవెల్ లో పార్టీ పరిస్థితులపై సమీక్షిస్తున్నారు మీనాక్షి నటరాజన్. అటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావుతో మీనాక్షి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితులపై ఆమె రివ్యూ చేశారు.

## లోకేష్ కోసం పవన్‌ను కూడా డమ్మీ చేశారు..!



అమరావతి,:మంత్రి నారా లోకేష్ కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కూడా డమ్మీ చేశారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.. అనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తెలుగుదేశం కండువా కప్పుకుంటేనే పథకాలు ఇస్తాం అంటున్నారు? అని మండిపడ్డారు.. రాష్ట్రంలో ఎమ్మెల్యేల అందరికీ కమీషన్లు వస్తున్నాయి. ఇసుక, మట్టి, మద్యం ఏదీ వదలడం లేదు.. అన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.. దొంగలే.. దొంగ దొంగ అని మాట్లాడుతున్నారు.. వైఎస్ జగన్ మీద కేసులు పెట్టి మీరు జనంలోకి వెళ్లగలుగుతారా..? అని ప్రశ్నించారు.. మీకు ఓటు వేసినందుకు మహిళల గొంతు కోశారు. రాష్ట్రానికి ఫ్లైట్ ఖర్చులు తప్ప మీ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఫైర్ అయ్యారు.. జిల్లాలో హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయి అని విమర్శించారు. ఇక, రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్ జగన్ పర్యటన, హెలికాప్టర్‌లో సాంతికే లోపాలపై మరోసారి స్పందించి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హెలికాప్టర్ కనపడగానే పోలీసులు వెనక్కి వెళ్లారు.. భద్రత వైఫల్యంతో మా మీద అక్రమ కేసులు పెడుతున్నారు అని దుయ్యబట్టారు.. అయితే, జగన్మోహన్ రెడ్డి హత్య కు ప్లాన్ చేశారు అంటూ సంచలన ఆరోపణలు చేశారు.. హెలికాప్టర్ దిగనీయబోమంటూ ఒకామె మాట్లాడుతున్నారు.. పోలీసులను. మమ్మల్ని కార్యక్రమానికి రాకుండా అడ్డుకోవడానికి మాత్రమే ఇచ్చారు అని విమర్శించారు.. రాప్తాడులో 350 మంది మీద అక్రమ కేసులు పెట్టారు. రాప్తాడులో ఇప్పటికే ముగ్గురిని హత్య చేశారన్న ఆయన.. పార్టీ లో ఎవరు క్రమ శిక్షణ తప్పిన తప్పిస్తాం.. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వారిని ఎంకరేజ్ చేస్తే వారి పైన కూడా చర్యలు ఉంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా క్రమశిక్షణ ఉల్లంఘన కింద 120 మంది పై చర్యలు తీసుకున్నామని వెల్లడించాడు..

# సమ్మర్ క్యాంప్స్‌లోనూ ఏఐ

ఆటలకు బదులు సాంకేతికతకు మొగ్గు
ఫిజికల్ టు డిజిటల్‌కు మారిన వైనం
వేసవిలోనేకాదు, ఏడాదంతా శిక్షణ
మారిన సమ్మర్ క్యాంప్స్ తీరుతెన్నులు



చెస్, డ్యాన్స్, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, డ్రాయింగ్, పెయింటింగ్.. ఇవీ సమ్మర్ క్యాంప్స్ అనగానే మనకు గుర్తొచ్చేవి. అవి కూడా వేసవి సెలవుల్లోనే నేర్చుకునేవారు. కానీ, ఇప్పుడు సమ్మర్ క్యాంప్స్ అర్థమే మారిపోయింది. ఇప్పుడు ఏడాది పొడవునా ఈ క్యాంప్స్ కొనసాగుతున్నాయి. తల్లిదండ్రుల నుంచి వస్తున్న డిమాండ్ నేపథ్యంలో పాఠశాలలు, కో%-%కరిక్యులర్ యాక్టివిటీస్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థలు.. ఏడాదంతా పిల్లలను వివిధ అంశాల్లో సానబెడుతున్నాయి. మరో ఆసక్తికర అంశం ఏంటంటే.. సమ్మర్ క్యాంప్స్‌లో ప్రాధాన్యతగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నిలిచి ఔరా అనిపిస్తోంది. కోవిడ్ సమయంలో.. ముఖ్యంగా లాక్‌డౌన్‌లో విద్యార్థులు ఇంటిపట్టునే ఉన్నారు. ఆ సమయంలో పాఠశాలలూ ఆన్‌లైన్‌లోనే తరగతులు నిర్వహించాయి. దీంతో పిల్లలు మొబైల్ ఫోన్స్, ట్యాబ్స్, కంప్యూటర్లకు అలవాటుపడ్డారు. నాటి నుంచి పిల్లలకు చదువుతోపాటు.. కంప్యూటర్ పరిజ్ఞానమూ పెరిగింది. ఆన్‌లైన్ వేదికగా పిల్లలు పలు బోధనాంశాలను నేర్చుకుంటున్నారు. చాలామంది పిల్లలకు ఫిజికల్ యాక్టివిటీస్‌కు బదులు ఆన్‌లైన్ గేమ్స్ అలవాటయ్యాయి. అలా పిల్లల కార్యకలాపాలన్నీ ఫిజికల్ టు డిజిటల్ అయిపోయాయి. మరోపక్క తల్లిదండ్రులు కూడా సాంకేతికంగా తమ పిల్లల భవిష్యత్తుకు తగ్గ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని ఉబలాటపడుతున్నారు. ఈ పరిణామాల కారణంగానే.. సమ్మర్ క్యాంప్స్ కూడా చాలావరకు మారిపోయాయి.

### అందుకే పంపుతున్నారు

సమ్మర్ క్యాంప్స్‌కు వస్తున్న పిల్లల్లో.. ఎక్కువమంది చిన్నారుల తల్లిదండ్రులు ఉద్యోగాలు చేసేవారే. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ పిల్లలను ఇంట్లో ఉంచలేక, క్యాంప్‌లకు పంపించి ఏదో ఒక యాక్టివిటీలో బిజీగా ఉంచుతున్నారు. ఇంట్లో అల్లరి భరించలేక లేదా మొబైల్ ఫోన్లకు అలవాటు పడ్డారన్న కారణంతో మరికొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను సమ్మర్ క్యాంప్‌లో చేర్పిస్తున్నారు. చాలాకొద్ది మంది మాత్రమే తమ పిల్లలు కెరీర్‌లో క్రీడలను భాగం చేసుకోవాలని భావించి క్యాంప్‌లకు పంపుతున్నారని నిర్వాహకులు చెబుతున్నారు.

### కొత్త అంశాలు

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమ్మర్ క్యాంప్స్ ఇప్పుడు టెక్నాలజీ, అడ్వెంచర్, లైఫ్ స్కిల్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఏఐ, కోడింగ్, ఆస్ట్రానమీ, స్పేస్ టెక్నాలజీ వంటి సాంకేతిక అంశాలు వచ్చి చేరాయి. అడ్వెంచర్‌లో హార్స్ రైడింగ్, ట్రెక్కింగ్, పారాగ్లైడింగ్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. లైఫ్ స్కిల్స్‌లో వంటలు, వ్యవసాయం, పశు సంపద గురించి తరగతులు మొదలయ్యాయి. ఆర్చరీ, చెస్‌లతోపాటు ఫొటోగ్రఫీ, సాల్సా, బెల్లీ వంటి డ్యాన్సులు.. మ్యూజిక్ కూడా సమ్మర్ క్యాంప్స్‌లో నేర్పిస్తున్నారు. స్విమ్మింగ్, స్కేటింగ్ వంటి వాటిలోనూ కొన్నిచోట్ల శిక్షణ ఇస్తున్నారు.

### ఏఐ, ఎంఎల్, కోడింగ్..

పాఠ్యాంశాలతోపాటు కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌లో ఇప్పుడు ఏఐ, మెషీన్ లెర్నింగ్, కోడింగ్ ప్రధాన ప్రాధాన్యతలుగా ఉన్నాయి. ఈ తరగతులు సమ్మర్ క్యాంప్స్‌నకే పరిమితం కాకుండా ఏడాదంతా ఒక సబ్జెక్ట్‌గా జరుగుతున్నాయి. ప్రముఖ కార్పొరేట్ పాఠశాలల్లో చదివే ఎంతోమంది విద్యార్థులు వీటిని ఎంచుకుంటున్నట్టు చెబుతున్నారు. దాంతో పాఠశాలలు కూడా ఈ సబ్జెక్టులను చెప్పిస్తున్నాయి. ఆసక్తికర అంశం ఏంటంటే.. వారంలో ఒక రోజు.. అది కూడా 1%-%2 గంటలు క్లాస్ చెప్పే ఏఐ నిపుణుడికి పాఠశాలలు నెలకు రూ.70,000 వరకు చెల్లిస్తున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సబ్జెక్టులకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే విద్యార్థులు చాట్ జీపీటీ సాయం తీసుకుంటున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లల్లో కొందరు వెబ్‌సైట్ డిజైనింగ్ కూడా చేస్తున్నారు.

# పొగచూరుతున్న బతుకులు




సిగరెట్లు, బీడీలు, హుక్కా పైపులు, గుట్కాలు, నసెం పొడులు, జర్దా, ఖైనీ, స్మోక్‌లెస్ టొబాకో లాంటి పలు రకాలైన పొగాకు ఉత్పత్తులు పలు ఆకర్షణీయ రూపాల్లో మనల్ని వశపరుచుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటికి తోడుగా పొగరాయుళ్లతో తిరిగే స్నేహితులు, బంధువులు కూడా సెకండ్ హాండ్ స్మోకర్స్‌గా తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు. అవగాహనలేమి లేదా తెలిసి కూడా పొగాకు ఉత్పత్తుల వాడకంతో నిండు ప్రాణాలు ప్రమాదంలో పడడం, చివరికి వైద్య ఖర్చులకు కుటుంబాలు బజారున పడడం, ప్రాణాలు కూడా పోవడం చూస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా పొగాకు దురలవాటుతో సాలీనా 8.7 మిలియన్ల మంది ప్రాణాలు పోతున్నాయని, అనేక మిలియన్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని గణాంక వివరాలు స్పష్టం చేస్తున్నాయి. పొగాకు రహిత సమాజ స్థాపన జరగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కృషి చేయడం సముచితంగా ఉంది.

### అనైతిక ప్రచార విష వలయంలో పడొద్దు

1988లో ఐరాస - డబ్ల్యూహెచ్ఓ చొరవతో పొగాకు దుష్ప్రభావాలను సామాన్య ప్రజలకు అవగా హన పర్చడంతో పాటు ఆ ఉత్పత్తుల వలలో పడకుండా హెచ్చరించడానికి ప్రతి యేటా 31 మేన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పాటించటం ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్ (పొగాకు కంపెనీల విజ్ఞప్తుల గుట్టు విప్పడం)" అనే అంశంపై ప్రచారం చేస్తున్నారు. పొగాకు ఉత్పత్తు లను తయారు చేసే కంపెనీలు సువాసనలను వెదజల్లేం దుకు ఉపయోగించే పదార్థాలు, మార్కెటింగ్ విధానాల్లో అనైతిక పద్ధతులు, ఆకర్షణీయ ప్యాకేజీలు, ప్రముఖులతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం వంటి పోకడలను వ్యతిరేకిస్తున్నది. పొగాకు పరిశ్రమలు గుప్పించే ప్రకట నల విషవలయంలో 37 మిలియన్ల మందికి పైగా 13-15 ఏండ్ల పిల్లలు చిక్కుకుపోతున్నారు. పొగాకు, నికోటిన్ ఉత్పత్తుల పరిశ్రమలు దాదాపు 16,000 రకాల సువాసన కలిగిన రసాయన పదార్థాలను కలుపుతున్నట్టు వెల్లడైంది.

### పొగాకు ఉత్పత్తుల వాడకం - దుష్ప్రభావాలు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.3 బిలియన్ల మంది ప్రజలు పొగాకు ఉత్పత్తుల దురలవాటుకు లోనైనట్టు, భారత్‌లో 15 ఏండ్ల పైబడిన 25.3 కోట్ల మంది ప్రజలు (పురుషులు, మహిళలు) ఈ దురలవాటు గుప్పిట్లో చిక్కుకుపోయినట్టు అంచనా. ప్రపంచ దేశాల్లో పొగాకు ఉత్పత్తులు వాడడంలో రెండవ స్థానంలో నిలుస్తున్న భారత్‌లో సెకండ్ హాండ్ స్మోకింగ్ కూడా అధికంగా ఉందని హెచ్చరిస్తున్నారు. పొగాకు వాడకం అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే 80శాతం వరకు ఉందని గమనించాల్సిన విషయం. భారత్‌లో అత్యంత ప్రమాద కర ప్రజారోగ్య సమస్యల్లో పొగాకు వాడకం 5వ స్థానా న్ని ఆక్రమించింది. ఈ అలవాటుతో 18 శాతం హృద్రోగ మరణాలు, 14 శాతం స్ట్రోక్‌లు, 60 శాతం ఊపిరితి త్తుల క్యాన్సర్ కారక మరణాలు నమోదవుతున్నాయి. పొగాకు వాడినపుడు విడుదలయ్యే పొగలో వేలకొద్ది రసాయనాలు విడుదలవుతున్నాయని తెలుసుకోవాలి. ఈ అలవాటు దీర్ఘకాలం కొనసాగితే ఊపిరితిత్తులు, నోరు, గొంతు, కాలేయం, మూత్ర పిండాలు, క్లోమం, గర్భాశయ, పెద్ద ప్రేగు క్యాన్సర్లకు దారి తీయడంతో పాటు ప్రాణాలను సహితం కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయి. పొగాకు ఉత్పత్తుల వాడకంతో ఊపిరితి త్తులు, గుండె, మధుమేహం, టిబీ, కంటి జబ్బులు, స్ట్రోక్ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారు. గర్భవతులు పొగాకు వాడితే పిల్లల్లో తక్కువ బరువు, ముందస్తు ప్రసవాలు, శిశు అభివృద్ధి మందగించడం వంటివి చోటుచేసుకుంటాయి. పొగాకులో ఉండే నికోటిన్ ప్రభావంతో ప్రాణాంతక పరిస్థితులు వస్తాయి. పొగాకు ఉత్పత్తుల దురలవాటును తగ్గించేందుకు అనేక నియమనిబంధనలు, ప్రమాదరక సువాసనలిచ్చే పదార్థాల వినియోగాన్ని నిషేధించడం, నికోటిన్ ఉత్ప త్తులు వాడకపోవడం వంటి చర్యలను తీసుకోవాలని డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ దేశాలకు సూచిస్తున్నది. పొగాకు ఉత్పత్తుల అనైతిక మార్కెటింగ్ సరళిని అడ్డుకోవడం, పన్నులను పెంచడం, పొగ రహిత వాతావరణాన్ని నెలకొల్పడం నిరంతరం జరగాలి. ప్రభుత్వాలు, విద్యా వేత్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పౌర సమాజం సమైక్యంగా కలిసి పోరాడితే పొగాకు రహిత సమాజ స్థాపన సుసాధ్యమని తెలుసుకోవాలి. ఆరోగ్యంగా జీవించడం ఓ మానవ హక్కు అని తెలుసుకొని, పొగా కుకు దూరంగా ఉందాం. సంపూర్ణ ఆరోగ్యకర సమాజా నికి దగ్గరగా జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. పొగాకు రహిత సమాజాన్ని స్థాపించుకుందాం.

# అవార్డులూ అవమానాలూ




"విడుస్తున్న పొద్దు మీద గడుస్తున్న జాలమా పేరు పురస్కారమా!" అంటూ వ్యంగ్య కవితోక్తిని విసిరాడు ఫకూర్ కవి. నిజంగానే అవార్డుల పేరుతో ఆ పేరును అవమానిస్తున్నారు కదా! అనే భావం కలుగుతున్నది. గాంధీ పేరును బ్రాందీ షాపునకు పెట్టుకున్నట్లుగా కనపడుతున్నది. ఒక వ్యక్తిని గౌరవించడమంటే అతని వ్యక్తిత్వాన్నీ, ఆలోచనను, ఆశయాన్నీ గౌరవించడమే, కానీ కేవలం పేరును కాదు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరున సినిమాలకు, నటులకు, కళాకారులకు అవార్డులు ప్రకటించింది. దీనిపై అనేక రకాల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు సినిమా వాళ్లకు పురస్కారాలివ్వడానికి గద్దర్ పేరును వాడుకోవడమే కాంట్రాస్ట్‌గా ఉన్నది. ఇప్పుడు విమర్శలు రావడానికి అదేకారణం. ఎందుకంటే గద్దర్ అనగానే మనకు సినిమా గుర్తురాదు. సినిమా నటులూ గుర్తుకురారు. పంచెకట్టి, గొంగడి భుజానేసుకుని ప్రజల బాధలను, గాథలను గానం చేస్తున్న రూపం, చైతన్యాన్ని రేకెత్తిస్తున్న పాట గుర్తుకొస్తాయి. మరీ ముఖ్యంగా ఆధిపత్యాన్ని ధిక్కరించే గొంతుక ధ్వని వినిపిస్తుంది. గద్దర్ పేరు సమకూర్చుకున్న అర్థం అది. అంతేకాని ఆయనను ఇంకో రకంగా ఊహించలేము. గద్దరు సినిమాలో నటించాడు. అందులోనూ జనగానమే చేశాడు. "బండెనక బండికట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో వస్తవు కొడుకో, నైజాము సర్కరోడా'%‌%' అని మాభూమి సినిమాలో గద్దరు గొంతుక, నటన నాటి జమీందారుల, దేశముఖ్‌లపై పేలుతున్న గీతంలా కనపడతాడు. అట్లాంటి గద్దర్ పేరు మీద ఇచ్చే అవార్డు, నాటి సాయుధ తెలంగాణ పోరాటాన్ని వక్రీకరించి, మత విద్వేషంతో జరిగిన పోరాటంగా చూపిన 'రజాకార్' చిత్రానికి చరిత్ర వారసత్వ అవార్డుగా ప్రకటించడం ప్రజా సాంస్కృతిక రంగంలో ఉన్న ప్రతివారికీ అనుచిత నిర్ణయమని ఆగ్రహం తెప్పిస్తున్నది. గద్దర్ బతికున్నపుడు రాహుల్ గాంధీని కలవడానికి కారణం, దేశంలో మతతత్వ శక్తులను ఎదుర్కొనేందుకు మరింత బలమైన ఉద్యమాలకు పూనుకోవాలన్న ఉద్దేశ్యమే అందులో ఉంది. కానీ ఈ సినిమా మత విద్వేషాన్ని పెంచేలా తీసారు. చరిత్రను వక్రీకరించిన సినిమాకు గద్దర్ పేరుతో అవార్డు ఇవ్వడం గద్దర్ ఆశయాలకే అవమానకరమని, ప్రభుత్వానికీ అప్రతిష్టకరమని ప్రజా సాంస్కృతిక కేంద్రం ప్రకటించింది. అసలు ఈ అవార్డులు, ముఖ్యంగా ప్రభుత్వాలు ఇచ్చే అవార్డులు ఆయన పేరు మీద ఇవ్వటం సరి అయినదేనా? గతంలో గద్దర్ పాడిన 'నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా' పాటకు, 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా' పాటకూ నంది అవార్డులొస్తే, నా ఆదర్శాలకు ఈ అవార్డులు వ్యతిరేకమని తిరస్కరించి తీసుకోలేదు. ఇక గద్దర్ అవార్డులు పొందిన నటులు, దర్శకులు, నిర్మాతలు ఎవరైనా కానీ కలెక్షన్లు, ఆదాయాలు, లాభాలు తప్ప, గద్దర్ కళా దృష్టి ఈషన్మాత్రమూ లేనివాళ్లే. గద్దర్ పేర ఇస్తున్నపుడు కనీసంగా, కుటుంబ కథా చిత్రాలు, సామాజిక ప్రయోజనం కలిగిన చిత్రాలకు ఇస్తామన్న ఒక గిరిగీతన్నా ఉంటే బాగుండేది. ఏ మాత్రం సామాజిక ప్రయోజనం లేని కల్కి సినిమా, స్మగ్లర్ పుష్పరాజ్ నటనకు రావటం గద్దర్ అభిమానులకు సహించడం లేదు. ప్రజా కవి గద్దర్ ఆలోచనలు, ఆయన ఆచరణకు నేటి సినిమాలు పూర్తి భిన్నమైనవి. వ్యతిరేకం కూడా. ఆయనపై అభిమానాన్ని చాటుకోవాలంటే ఆ పేరుతో ఒక జానపద పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. లేదా ప్రజా కళలను, జయధీర్ గారు చేస్తున్న ఆద్య కళల అభివృద్ధికి ఒక సంస్థను ఏర్పాటు చేయవచ్చు. ప్రజా కళలను నిర్వహిస్తున్న వారికి గద్దర్ పేరున పురస్కారాలూ ఇవ్వవచ్చు. అంతేకాని ఆ పేరుకు వెనకున్న ఆలోచనను తిరస్కరించే మినహాయించే పని చేస్తే అవమానించినట్లే అవుతుంది కదా! అయితే జ్యూరీ ప్రకటించిన అన్ని సినిమాలూ, నటులూ అర్హమైనవి కావు అని అనటం లేదు. కొన్ని మంచివి కూడా ఉన్నాయి. కానీ చెడు ఎక్కువ ప్రభావితం చేస్తుంది. నిజానికి తక్కువ బడ్జెట్‌లో తీసే చిత్రాలు, చిన్న సినిమాలే మంచి సినిమాలుగా ఉన్నాయి. అట్లాంటి వాటిని ప్రోత్సహించడం కూడా చేయాలి. ప్రజాకవి కాళోజీపై తీసిన చిత్రానికి థియేటర్లే దొరకలేదు. దానికి ఈ అవార్డులు వచ్చిన భారీ బడ్జెట్ చిత్రాలే కారణం. కాబట్టి చిన్న చిత్రాలకు థియేటర్లను ఇవ్వట పెద్ద ప్రోత్సాహకమే అవుతుంది. అధికారమే పరమావధిగా పని చేస్తున్న రాజకీయాలకు, స్వార్థ రాజకీయ నాయకులకు ప్రజా కళాకారులను, కళలను, వారి అవసరార్థమై వాడుకోవడమే తప్ప, వారి ఆలోచనలను, ఆశయాలను గౌరవించదు అనే దానికి ఇదో ఉదాహరణ. ఉద్యమ కళాకారుల్ని సాంస్కృతిక సారథి పేర ఉద్యోగులుగా మార్చి తమ రాజకీయ ప్రచారానికి వాడుకున్నది. ప్రజా కళాకారులను ఆదుకోవాలి తప్ప అదుపులో ఉంచుకోవాలనుకోవటం తగదు. అందుకని ఇప్పటికైనా ప్రభుత్వం అవార్డుల జ్యూరీ కమిటీకి కొన్ని నియమాలతో మార్గనిర్దేశనం చేయాలి. ప్రజా కళాకారుల గౌరవాన్ని ఇనుమడింపచేయాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com